# సూర్య

www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 08 నవంబర్ 2024 : పేజీలు 8


## జర్నలిస్టుపై దాడి సంఘటనలో కేసు నమోదు



రామసముద్రం మేజర్ న్యూస్: రామ సముద్రం మండలంలోని కురిజల పంచా యతీ కేంద్రంలో బుధవారం దేవాదాయశాఖ అధికారు లు వేలం పాటకు న్యూస్ కవరేజీకి వెళ్లి న జర్నలిస్టు జస్వంత్‌కుమార్‌పై దాడికి పాల్పడ్డ శ్రీకాంత్ పైన పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు గురు వారం ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలి పారు. రామసముద్రం మండలం కురి జలలో బుధవారం మదనపల్లె ఎండోమెంట్ అధికారులు ఆలయ భూములకు బహిరంగ వేలంపాటలు నిర్వహిం చారన్నారు. వార్త కోసం వెళ్లిన జస్వంత్‌పై అక్కడే ఉన్న శ్రీకాంత్ దాడిచేసి గాయ పరచ డమే కాకుండా సెల్‌ఫోన్ లాక్కోవడంతో కేసునమోదు చేశారు. జర్నలిస్టుపై జరిగిన దాడి పిర్యాదుపై వెంటనే స్పందించి దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినందుకు జర్నలిస్టు సోద రులు ఎస్సై వెంకటసుబ్బయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### క్రీడాంధ్రప్రదేశ్ లక్ష్యంగా

## అత్యుత్తమ సమగ్ర విధానం

### శాప్ ఛైర్మన్ రవి నాయుడు



కడప స్పోర్ట్స్ మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో దేశంలోనే అత్యుత్తమ సమగ్ర క్రీడా విధానాన్ని తీసుకు రాను న్నట్లు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు పేర్కొన్నారు. గు రువారం స్థానిక జిల్లా ప్రాధికార సంస్థ మునిసిపల్ స్టేడియం కార్యాలయంలో శాప్ ఛైర్మన్ రవి నాయుడు, అధికారులతో కలసి మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ క్రీడా ప్రతిభను ప్రోత్సహించి, అత్యుత్తమ శిక్షణ అందించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా కార్యాచరణతో నూతన సమగ్ర క్రీడా విధానం రూపకల్పన చేశామని దీనికి సంబంధించి రాబోవు క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తీసుకుంటామని తెలిపారు.గత అయిదేళ్లలో రాష్ట్రంలో క్రీడా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు.దాదాపు రూ. 119 కోట్లతో ఆడుదాం.. ఆంధ్రా అంటూ క్రీడ లను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారని విమర్శించారు.దీనిపై నిర్దిష్ట ప్రణాళికతో అక్రమాలను వెలికితీసి చట్టపరంగా చర్యలు తీసుకోను న్నట్లు తెలిపారుఅనంతరం ఆయన జిల్లా స్పోర్ట్స్ స్కూల్ లో నిర్వహిం చిన సమావేశానికి హాజరయ్యారు.ఈ సమావేశంలో కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పోలీట్ బ్యూరోసభ్యుడు శ్రీనివాసులురెడ్డి, ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్డివో జగన్నాథ్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ ఇంజనీర్లు, స్టేడియం సిబ్బంది, ఇతర అధికారులు ఉన్నారు.

### పంచాయతీ నిధులతో

## లింక్ రోడ్డు పనులు ప్రారంభం



వీరబల్లి మేజర్ న్యూస్: వీరబల్లి మండలం దిగువ రాచపల్లె గ్రామంలో పెద్దూరు నుంచి వంగిమల్ల – వీరబల్లె మెయిన్ రోడ్డుకు గొల్లపల్లిలో ఉన్న లింకు రోడ్డు పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించామని వీరబల్లి ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి గురువారం తెలి పారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని రాజం పేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గ్రామాన్ని ప్రతి పల్లెను ఆదర్శ వంతంగా తీర్చేదిద్దు తున్నామని ఆయన తెలిపారు. ప్రతి గ్రామాన్ని వీధిలైట్లు మంచినీటి సౌకర్యం సిసి రోడ్లు ఏర్పాటు చేశామని అన్నారు. కార్యక్రమంలో గాలివీటి వీరనాగిరెడ్డి, జడ్పి టిసి శివరాం, సర్పంచ్ సిద్ధవటం నాగులమ్మ, ఎంపీ టీసీ మాతంగి నాగులయ్య పాల్గొన్నారు.

## ఓ సారూ! నిబంధనలు తెలియవా?

**నాయకులకు తొత్తుల వ్యవహరిస్తే ఎలా?**

**మండల సమావేశం లేక నాయకుల దర్పమా?**

**మీరే ఆదేశాలు ఇచ్చి మీరే పాటించరా?**

**సుండుపల్లి ఎంపీడీవో పై సర్వత్ర విమర్శలు**

**మండల సమావేశంలో బయట వ్యక్తుల ప్రమేయం**

**సమస్యలు పక్క దారి, అడిగితే ఆగ్రహం**

**ఇష్టారాజ్యంగా సుండుపల్లి ఎంపీడీవో**

ఓ సారూ! ప్రభుత్వాధికారిగా ఉండి రాజకీయ నాయకు లకు తొత్తులుగా పనిచేయడం ఏమిటని, సర్వసభ్య సమావేశాలు ఎలా నిర్వహిస్తారో కూడా మీకు తెలియదా అని పలువురు సుండుపని ప్రజా ప్రతినిధులు, నాయకులు ఎంపీడీవోపై ఘాటుగా విమర్శలు చేస్తు న్నారు. గురువారం సుండుపల్లి మండలం సర్వసభ్య సమావేశంలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులే హాజరవ్వాలని సదరు అధికారి ఆదేశాలు జారీ చేసి, ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతి నిధులు, అధికారులను మాత్రమే లోపలికి పంపడంతో పాటు తనకు అను కూలంగా ఉన్న నాయకులను కూడా లోపలికి పంపించి మాట్లా డిం చడం చూస్తుంటే మరి ఈ అధికారి నిబంధనలను పాటించడం కంటే నాయకుల భజనకే ఎక్కువ మొక్కు చూపుతున్నారని స్పష్టంగా అర్థం అవుతుందనీ పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు.




అన్నమయ్యజిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ మండల సర్వసభ్య సమావేశం అంటే మండల అభివృద్ధిపై, ప్రస్తుతం మండలంలో ఉన్న సమస్యలను గుర్తించి, ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి ఆ సమ స్యలను ఎలా పరిష్కరించాలో చర్చించుకునే సమావేశం. ఈ సమా వేశానికి ప్రజలకే ఎన్నుకోబడిన ఎంపీటీసీలు, సర్పంచులతోపాటు మండల స్థాయిలో ఉన్న అన్ని శాఖల అధికారులు పాల్గొని అభివృద్ధి పై చర్చించండి. అయితే గురువారం సుండుపల్లిలో జరిగిన సమా వేశంలో మాత్రం సుండుపల్లి ఎంపీడీవో నిబంధనలను తుంగలో తొక్కి సమావేశానికి సంబంధం లేని వ్యక్తులను కూడా లోపలికి పంపిం చడంతో అందరూ విస్మయం వ్యక్తం చేశారు. తెలుగుదేశం నాయకు లను, కార్యకర్తలను క్రిందనే ఆపేసిన పోలీసు అధికారులు మరి నియోజకవర్గ నాయకులను, జనసేన నాయకులను ఎలా పంపిం చారో, మరి వారు ఏ ప్రజలచే ఎన్నుకున్నారో తెలియజేయాలని పలు వురు ప్రజా ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. మరి మండల సర్వసభ్య సమావేశంలో ఇతరులకు ప్రవేశం లేదని ఆజ్ఞలు జారీ చేసిన ఎంపీ డీవోనే సంబంధం లేని వ్యక్తులను ఎలా ఆహ్వానించారో అర్థం కావడం లేదు. మరి ఎంపీడీవో నాయకుల పట్ల స్వామి భక్తి చాటుకుంటున్నారు లేక తనని ఎవరు అడుగుతారులే అని నిర్లక్ష్యము లేక మండల అభివృద్ధిని చేసేది నేనే అనే గర్వము తెలియదు కానీ మండల సర్వ సభ్య సమావేశానికి సుండుపల్లి ఎంపీడీవో కొత్త అర్థాన్ని తీసుకొచ్చారు. ఇలా నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వలన 7లో

## కడప కౌన్సిల్ సమావేశం రసాభాస

### కార్పొరేటర్ల బహిష్కరణతో అర్ధాంతరంగా ముగిసిన సమావేశం




### ఎమ్మెల్యే మాధవి రెడ్డి ప్రసంగంతో ఉద్రిక్తత

కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్: కడప మున్సిపల్ కార్యా లయంలో గురువారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. ఎమ్మెల్యే మాధవిరెడ్డి ప్రసంగంతో ఉద్రిక్తత చోటుచేసు కుంది. దీంతో కార్పొరేటర్లు సమావేశాన్ని బహిష్కరించారు. కార్పొరేటర్ల బహిష్కరణతో సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. స్థానిక మున్సి పల్ కార్యాలయంలో గురువారం మేయర్ సురేష్ బాబు అధ్యక్షతన కమిషనర్ మనోజ్‌రెడ్డి సాధారణ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా సమాశానికి టిడిపి నాయకులు కూడా వస్తు న్నారని భావించిన పలువురు కార్పొరేటర్లు తమకు భద్రత కల్పిం చాలంటూ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఇందుకు స్పందించిన ఎస్పీ మున్సిపల్ కార్యా లయం ఆవరణలో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. గుర్తింపు కార్డు ఉన్న కార్పొరేటర్‌లను మాత్రమే సమావేశానికి అనుమతించారు. దీంతో పరిమిత సంఖ్యలోనే సమావేశానికి కార్పొ రేటర్లతో పాటు ఎమ్మెల్యే మాధవిరెడ్డి హాజరయ్యారు. ముందుగా తాను మాట్లాడేం దుకు అనుమతించాలని ఎమ్మెల్యే మాధవి రెడ్డి కోరడంతో ఆ మేరకు సురేష్ బాబు అనుమతించారు. మాధవి రెడ్డి ప్రసంగం అద్యంతము గత పాలనపై తీవ్రస్థాయిలో విమర్శించారు. అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ విరుచుకుపడ్డారు. మరోవైపు ఎమ్మెల్యే ప్రసంగాన్ని కార్పొరేటర్లు అడ్డుకుంటూ ఆక్షేపించడంతో తనను ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారని ప్రజల తరఫున మాట్లాడేందుకు హక్కు తనకు ఉందం టూ మాధవి రెడ్డి ప్రసంగాన్ని కొనసాగించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే ప్రసంగంతో ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో కాసేపు అయోమయ పరిస్థితి నెలకొంది. అనంతరం కార్పొరేటర్లు బహిష్కరించడంతో సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. కడప ఎస్పీ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# క్యాన్సర్ వ్యాధి పై అవగాహన ర్యాలీ



చాపాడు, మేజర్‌న్యూస్ మండల పరిధిలోని చాపాడు, నక్కలదిన్నె ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలోను అలాగే ఖాదర్ పల్లి సచివాలయంలో గురువారం క్యాన్సర్ వ్యాధి దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ డాక్టర్ ఓబులేసు, డాక్టరు కావ్య మాధురి, డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించడం ,వ్యాధి లక్షణాలు గుర్తించడం,సమర్థ వంతమైన చికిత్సా విధానాల గురించి ప్రజలకు వివరించారు. మలమూత్ర విసర్జనలో మార్పులు, మూత్ర విసర్జన చేయడంలో ఇబ్బంది, విరేచనాలు, మలబద్ధకం, పొత్తి కడుపు నొప్పి, చర్మంలో మార్పులు, అసాధారణ రక్త స్రావం , మానని పుండ్లు, ఋతు క్రమంలో మార్పులు,రొమ్ములో గడ్డలు, రొమ్ములపై దురద, జీర్ణ సంబంధమైన సమస్యలు, మింగడంలో ఇబ్బంది,పుట్టుమచ్చ ల్లో మార్పులు రావడం, నిరంతర దగ్గు,గొంతు బొంగురుపోవడం,, అలసట, బరువు తగ్గడం , ఆకలి లేకపోవడం , నోటి దుర్వాసన మందపాటి చర్మం ,నిరంతరం అజీర్తి, లాంటివి క్యాన్సర్ వ్యాధి లక్షణాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘువయ్య, సూపర్ వైజర్స్ సరస్వతీ, బాబూరెడ్డి, యం ఎల్ హెచ్‌పిలు కీర్తి, అరుణ, ఫార్మసీ అధికారి సుభాషిణి, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతీ, స్టాఫ్ నర్స్ సునీత, ఏఎన్‌యంలు సుజాత, ఆరోగ్య మేరీ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు జయమ్మ, గౌతమీ, రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కూనవారిపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరము



ఖాజీపేట, మేజర్‌న్యూస్:ఖాజీపేట మండలం కూనవారిపల్లి గ్రామంలో గురువారం నాడు ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. కడప పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ రమణయ్య రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద జరుగుతున్న ఈ పశువైద్య శిబిరానికి హాజరయి పశుపోషకులకి తగు సలహాలు సూచనలు చేశారు. ముఖ్యంగా పశుపోషకులు తమ పశువుల్ని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ కాపాడుకోవాలని పిలుపునిచ్చారు . పాలుతీసే సమయంలో ఇరుపూటల పొదుగులని శుభ్రంగా కడగడం వంటి మెళుకువలని పాటించాలన్నారు. వ్యాధులు వచ్చాక వైద్యం చేయించడం కంటే పశువులకు సకాలంలో టీకాలు వేయించుకుని తద్వారా వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ ఉచిత పశువైద్య శిబిరంలో37 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. దూడలకి నట్టల నివారణకు మందులు పంపిణీ చేశారు. ఎదకు రాని పశువులకు మందులు అందచేశారు . ఉచిత పశువైద్య శిబిరంలో కడప పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డా. రమణయ్య ఖాజీపేట సహాయ సంచాలకులు డా. మురళి ఆంజనేయ కొట్టాలు పశువైద్యాధికారి డా.రామచంద్ర పశువైద్య సిబ్బంది మణి, జ్యోతి, శివ, గంగయ్య ,సుచిత్ర మరియు యుగంధర్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య ఎన్జీరంగా జయంతి వేడుకలు

చింతకొమ్మదిన్నె :మేజర్ న్యూస్, స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం ఊటుకూరు నందు ఆచార్య ఎన్జీరంగా 124వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వ్యవసాయ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్జీరంగా గొప్ప జాతీయవాది,స్వాతంత్ర సమరయోధుడు, రైతుల శ్రేయస్సు కోసం పాటుపడిన ఆయనను భారత రైతాంగ ఉద్యమ పితగా భావిస్తారని ఆయన తెలిపారు, అలాగే రైతుల్లో చైతన్య స్ఫూర్తిని నింపడానికి రైతాంగ రక్షణ పేరుతో ఇచ్ఛాపురం నుండి మద్రాసు వరకు నాలుగు నెలల పాటు ఆయన పాదయాత్ర చేశారని తెలిపారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు మాధురి, భాగవతప్రియ మరియు పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దు

## తోపుడుబండ్ల వ్యాపారస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చిన సిఐ, ఎస్ఐ,



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణం లోని తోపుడుబండ్ల వర్కర్ యూనియన్, (ఏఐటీయూసీ అనుబంధ సంఘం) చొరవతో పోలీస్ స్టేషన్ ఆవరణంలో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం పోరుమామిళ్ల సిఐ శ్రీనివాసులు, ఎస్సై కొండారెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని, అతిగా మైకులు వాడ రాదని, వ్యాపారస్తులు ఒకే ప్రాంతంలో తోపుడు బండి ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేసుకోవాలని, పోరుమామిళ్లలో ట్రాపిక్ సమస్య ఎక్కువ ఉన్నం దున రోడ్డుపైన తోపుడు బండ్లు అటు ఇటు తిప్పవద్దని, ప్రజలతో అసభ్యకరంగా మాట్లాడరాదని, మద్యం తాగి రోడ్డుపైన వ్యాపారం చేస్తే చర్యలు తప్పవని వారు కార్మికులకు వివరించడం జరిగింది . ట్రాఫిక్ నిబంధనల ను అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తానని వారు హెచ్చరించారు. పోలీసు వారి సౌజన్యంతో, తోపుడుబండ్ల వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ సంఘం) తోపుడుబండ్ల మండల కమిటీ సహకారంతో సీఐ, ఎస్ఐల చేతుల మీదుగా కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు పేరయ్య, సఫా, తోపుడు బండ్ల నాయకులు మహమ్మద్ రఫీ, ఆంజనేయులు, మహబూబ్బాషా, సుబ్రహ్మణ్యం, మస్తాన్, రఫీ, సయ్యద్, హుస్సేన్, పొట్టి మహబూబ్ భాష, నారాయణ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పరీక్షలపై అవగాహన ర్యాలీ



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: జాతీయ క్యాన్సర్ అవగాహన దినం పై వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో క్యాన్సర్ పరీక్షలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు., క్యాన్సర్ పై విజయం- స్క్రీనింగ్‌తోనే సాధ్యం అను అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో చేసిన ఏర్పాటుచేసిన ఈ ర్యాలీని స్థానిక ఆరోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన స్త్రీ పురుషులకు మూడు రకాల నోరు, రొమ్ము, గర్భశాయ క్యాన్సర్ కు సంబంధించి పరీక్షలు ఈ నెల 14వ తేదీ నుంచి ఉచితంగా ఇంటింటికి స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారన్నారు. ఈ పరీక్షల వల్ల క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్, సి డి గ్రామ్ అధికారి భూషణం, డిపిఎంఓ డాక్టర్ రవి, సునీత, డాక్టర్ బాల ఆంజనేయులు, శ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉబేదుల్లా, నోడల్ అధికారి, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

# సమస్యను పరిష్కరించిన ఏడీఈకి ధన్యవాదాలు

జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: బిజెపి నాయకురాలు మెరుగు అరుణ కుమారి పోరాట ఫలితంగా నూతన కాంక్రీట్ స్థంబాన్ని ఏర్పాటు చేసిన ఏడిఈ ధన్యవాదాలు తెలిపారు. జమ్మలమడుగు పట్టణం నాగుల కట్ట వీధిలో తుప్పు పట్టి కులెందుకు సిద్దంగా ఉన్న ఐరన్ స్థంబాన్ని తొలగించి దాని స్థానంలో నూతన కాంక్రీట్ స్థంబాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి మహిళా నాయకురాలు మెరుగు అరుణ కుమారి పదే పదే సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన నూతన స్థంబాన్ని ఏర్పాటు చేసిన ఏడిఈ రాజ గోపాల్‌కు ధన్యవాలు తెలిపారు.



# రాబర్ట్ బెడన్ పావెల్ చిత్రపటానికి నివాళులు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : భారత స్కౌట్, గైడ్స్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్కౌట్ ఉద్యమ ఆద్యుడు రాబర్ట్ బెడన్ పావెల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మైదుకూరుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ గోశెట్టి రామమోహన్, ఉపాధ్యాయులు స్కౌట్ విద్యార్థులు.ఈ నదర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ గోశెట్టి రామమోహన్ మాట్లాడుతూ బాల బాలికల్లో దేశ భక్తిని, క్రమశిక్షణను సామాజిక సేవను,సామాజిక నైపుణ్యాలను పెంపొం దించు కోవడానికి ఈ కార్యక్రమం చేపట్టారన్నారు.ఈ కార్యక్రమాల్లో పాఠ శాల ఉపాధ్యాయులు ఎల్. సూర్యనారాయణ రెడ్డి,మీసాల మునె య్య,ఎ.శ్రీనివాసులు, కె..ఆనందరావు, జి. పద్మనాభయ్య కె.పద్మజ, కెసిఎం. స్వర్ణలత, యం.విద్యావతి, స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం



మేజర్‌న్యూస్, చెన్నూరు : మండలంలోని రామనపల్లి గ్రామంలోని హరిజనవాడలో కాకి ఓబులమ్మ మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు గురయ్య గ్రామస్తులు సమక్షంలో అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఓబులమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఓబులమ్మ అంత్యక్రియలు జరుపుటకు సంఘం తరపున రూ.2 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు తంగెళ్ల గురయ్య,సెక్రటరీ పి.పెంచలయ్య కోశాధికారి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్యాన్సర్ దినోత్సవ ర్యాలీ



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :మండల పరిధిలోని చిలంకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ క్యాన్సర్ దినోత్సవం దినోత్సవ సందర్భంగా డాక్టర్ సాయి చరిత రెడ్డి, డాక్టర్ గణేష్ కుమార్ రెడ్డి ఆధ్వరం లో క్యాన్సర్ నివారణ పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ముందస్తు క్యాన్సర్ నివారణ పరీక్షలు చేయించుకోవాలని, ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని, శరీరక శ్రమ, యోగ రెగ్యులర్‌గా చేయాలనీ, సిగరెట్టు, బీడీ, పాన్ అలవాట్లు మానుకోని ఓరల్ క్యాన్సర్ నివారించాలని, తల్లి పాలు సక్రమంగా ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సర్ నివారించ వచ్చని, ప్రాథమిక ఆరోగ్య సిబ్బందికి అసంక్రామితా వ్యాధులు షుగర్, బీపీ, క్యాన్సర్ పై అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగమునిరెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, హెల్త్ సూపెర్వైసర్ సుభద్ర, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## నవంబర్ నుంచి జనవరి 10వ తేదీ వరకు అయ్యప్ప స్వామి భక్తులకు నిత్య అన్నదానం



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ మండలంలోని నామాల గుట్టపై నూతనంగా ఏర్పాటు చేస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయం నందు నవంబర్ నుంచి జనవరి నెల పదో తేదీ వరకు అయ్యప్ప స్వామి భక్తులకు నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు చెల్లు గంగరాజు, శివశంకర్ రెడ్డి, గురుస్వామి వెంకటేష్, కదిరి నాగేంద్ర బాబు,యాగంటి సుధీర్ కుమార్, కొండూరు గంగాధర్ రాజు తెలిపారు. అన్నదాన కార్యక్రమంను ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు.నామాలగుట్టపై వెలిసిన శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిరహించారు. లక్కిరెడ్డిపల్లి డివిజన్ పరిధిలోని రామాపురం, లక్కిరెడ్డిపల్లి, గాలివీడు మండలాలకు చెందిన అయ్యప్ప స్వామి భక్తులు నిత్యం మూడు పూటలా అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. దాతలు అన్నదాన కార్యక్రమంకు సహకరించాలని కోరారు. అయ్యప్ప స్వామీ ఆలయములో అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతల కు పేరు పేరునా అభినందనలు తెలిపారు. ప్రతి బుధవారం స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో గురుస్వాములు గంగయ్య, స్వామి బుజ్జి స్వామీ, శ్రీకాంత్ స్వామీ, వేణు స్వామీ, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## జనవరి 5న జరిగే హైందవ శంఖారావం సభను జయప్రదం చేయండి



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 05,2025వ తేదీన విజయవాడ నగరంలో హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ నిర్వహించబడునని వీహెచ్‌పి ప్రతినిధులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా గురువారం మదనపల్లె పట్టణం,సొసైటీ కాలనీ, రామాలయం నందు కార్యక్రమానికి సంబంధించి కరపత్రాల ఆవిష్కరణ సభ విజయ వంతం కొరకు కార్యాచరణ యువజన చేయడం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వీ. హెచ్.పి ప్రతినిధులు మాట్లాడుతూ దేవాలయాలలో, దేవదాయ ధర్మదాయశాఖలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలి, ఔట్సోర్సింగ్ ఉద్యోగులలో కూడా హిందువులు మాత్రమే ఉండాలి,దేవాలయ ట్రస్టు బోర్డులలో రాజకీయపార్టీలతో ప్రమేయంలేని హిందూ దైవభక్తులు మాత్రమే ఉండాలి, దేవాలయాల నిర్వహణపై ధర్మాచార్యులు తయారు చేసిన నమూనా విధివిధానాల అమలు,దేవాలయాల పరిసరాలలోని దుకాణాలు అన్నీ హిందువులకు మాత్రమే కేటాయించాలి. ఈ సభకు వి. హెచ్.పి అఖిలభారత ఉపాధ్యక్షులు గోకరాజు గంగరాజు, ఏపీ (ఉత్తర) కార్యదర్శి తనికెళ్ల సత్య రవి కుమార్,ఏపి (దక్షిణ) ఉపాధ్యక్షులు యర్రం విష్ణువర్ధన్ రెడ్డితోపాటు పలు వురు ప్రముఖులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్, ఎ.వేణుగోపాల్ నాయుడు, ఆంధ్రప్రదేశ్ ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ భాను ప్రకాష్ ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ దుర్గాప్రసాద్ మదనపల్లి కార్యవాహ ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, హిందూ చైతన్యవేదిక, సమరత సేవా ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకట సుబ్బమ్మకు నివాళి అర్పించిన ముక్కా సాయివికాస్ రెడ్డి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు మండలం లోని అంబే ద్కర్ నగర్‌కు చెందిన టిడిపి నాయకులు తిప్పన రాజశేఖర్ తల్లి వెంకట సుబ్బమ్మ ఆకస్మికంగా మరణించారు. వారి పార్థవదేహానికి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి తనయుడు,యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి పూలమాల వేసి వారికి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సంతాపాన్ని తెలి పారు.

## టిడిపి సభ్యత్వ నమోదులో పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావాలి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : టిడిపి సభ్యత్వ నమోదులో పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావాలని టిడిపి సీనియర్ నాయకులు రామిశెట్టి కృష్ణ (కమలామ్రరి) పిలుపునిచ్చారు.గురువారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు మేరకు నీరుగట్టువారిపల్లి ప్రధాన రహదారి ప్రక్కన రెండో రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప,వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామిశెట్టి నీలకంఠలు హాజరయ్యారు. ఇందులో భాగంగా పలువురి చేత సభ్య త్వాన్ని నమోదు చేయించారు. ఈ సందర్భంగా రామిశెట్టి కృష్ణ మాట్లాడుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలు సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ మంత్రి నారా లోకేష్ అధిక ప్రాధాన్యతనిస్తున్నా రన్నారు. ఇందులో భాగంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టా రన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షల భీమా వర్తించడంతో పాటు,వారి కుటుంబానికి అన్నివిధాలా మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమం లో రామచంద్రయ్య, మాజీ కౌన్సిలర్ కప్పల వెంకటరమణ,రెడ్డి కేశవ, రెడ్డి, వైష్ణవ్, మల్లికార్జున, గోపాల్ పాల్గొన్నారు.

## జెఎన్‌టియు క్రికెట్ టీంకు మిట్స్ విద్యార్థి ఎంపిక



కురబలకోట, మేజర్‌న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద మదన పల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు బి. టెక్ మూడవ సంవ త్సరము – ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చదువుతున్న రౌతు మౌర్యా (జె.ఎన్.టి.యు) యూని వర్శిటీ క్రికెట్ టీంకు ఎంపికయి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఈ ఎంపికలు గూడూరులోని ఆదిశంకర కాలేజీ ఆఫ్ ఇంజనీ రింగులో జరిగినట్లు,ప్రతిభ కనపరచిన రౌతు మౌర్యాలు యూనివర్సిటీ క్రికెట్ టీంకు ఎంపికయినట్లు ఆయన అన్నారు. ఎంపికయిన విద్యార్థిని కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్,అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై ఎమ్మెల్యే చొరవ ప్రశంసనీయం

### - డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై శాసనసభ్యులు షాజహాన్ బాషా తీసుకొంటున్న చొరవ ప్రశంసనీయమని మదనపల్లి టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతి రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా మదనపల్లె టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులతో కలసి మదనపల్లి పట్టణ ట్రాఫిక్ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. 2013 నుండి 2018 వరకు ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగిందన్నారు. ఈ పరిస్థితులల్లో ఎమ్మెల్యే షాజహన్ బాషా ప్రత్యేకంగా చొరవ తీసుకొని సంబంధిత శాఖల అధికారులతో సంప్రదించి సి.టి.యం రోడ్డులోని ఆక్రమణలు తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రోడ్డు విస్తరణ కు పూనుకోవడం అభినందనీయమన్నారు. అవెన్యూ రోడ్డు, గాంధీరోడ్డు,పటేల్ రోడ్డు,చిత్తూరు,బెంగళూరు బస్టాండు ప్రాంతాల్లో కూడా ఆక్రమణలను తొల గించి అ స్థానంలో సిమెంటు రోడ్లు వేసి తిరిగి అన్యాక్రాంతం కాకుండా కాపా డాలని మదనపల్లిటౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులతో కలసి అధ్యక్షులు గొల్లపూడి తిరుపతి రావు కోరారు.

## పండ్ల రసాలు.. ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు

### ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : ప్రజల ఆరోగ్యానికి పండ్ల రసం ఎంతో శ్రేయస్కరమని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్‌బాషా పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వెనుక రోజా హొటల్ ఎదురుగా బిస్మిల్లా ఫ్రెస్ ఫ్రూట్ జ్యూస్ సెంటరును ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహ మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ఆహారపు అలవాట్లలో అనేక మార్పులు చోటుచేసుకున్నా యన్నా రు. బిస్మిల్లా ఫ్రెస్ జ్యూస్ సెంటర్ నందు అన్నిరకాల తాజా పండ్లతో తయారు చేసిన జ్యూసులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం నిర్వా హకులు మహమ్మద్ అలీ మాట్లాడుతూ మా షాపులో ఐస్ క్రీం,కూల్ డ్రింక్స్, ఫ్రూట్ జ్యూస్ సరసమైన ధరలకే ప్రజలకు అందజేస్తున్నామన్నారు. కావున పట్టణ ప్రజలు మా షాపుకు విచ్చేసి పసందైన పండ్ల రసాలను సేవించాలన్నా రు. కార్యక్రమంలో మహ్మద్‌అలీ ఇర్ఫాన్, సద్దాంహుస్సేన్, ముబారక్ పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం మల్లయ్యకొండకి ఆర్టీసీ బస్సు సర్వీస్



కురబలకోట,మేజర్ న్యూస్: కురబలకోట మండలం, అంగళ్లు సమీపంలో మల్లయ్య కొండపై వెలసిన మల్లేశ్వర స్వామి దర్శనం కోసం ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ అధ్యక్షులు కాకర్ల కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుండి ఈ బస్సు సౌకర్యం భక్తులకు అందుబాటు లోకి రానున్నదని తెలిపారు. ప్రతి పౌర్ణమికి మల్లయ్య కొండపైన రుద్రాభిషేకం, విశేష పూజలు, అభిషేకాలు, గోపుజ, రాత్రి భజనలు భక్తిశ్రద్ధల నడుమ జరుగు తయన్నారు. స్వామివారి భక్తులు బస్సుసౌకర్యాన్ని సద్విని యోగం చేసుకొని ఆలయాన్ని సందర్శించి కృపాకటా క్షానికి పాత్రులు కావాలని కోరారు.మల్లయ్య కొండపై స్వామివారి దర్శించుకుని భక్తుల సౌకర్యార్థం పరిసర గ్రామాల నుంచి కొండపైకి పల్లెలకు ప్రత్యేక రోజుల్లో బస్సు నడిపే విధంగా వున్న ప్రతిపాదనలు, త్వరలోనే కార్యరూపం దాల్చుతాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## ఎంబెడెడ్ సిస్టంపై విశ్వం కళాశాలలో అవగాహన సదస్సు



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం గురువారం ఎంబెడెడ్ సిస్టంపై ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాడార్ టెక్ సంస్థ నుండి సురేష్ పాల్గొని, విద్యార్థులకు ఎంబెడెడ్ సిస్టమ్ ప్రాముఖ్యత, సత్సంబంధిత సాంకేతికతలు పరిశ్రమలో వాటి వినియోగం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంబెడెడ్ సిస్టంలో వివిధ అంశాలు, మైక్రోకం ట్రోలర్స్, సెన్సార్లు ఆన్-చిప్ టెక్నాలజీ వంటివి వాడుకలో ఎలా ఉంటాయో ప్రాక్టికల్ డెమోల ద్వారా వివరించారు. విద్యార్థులు సురేష్ పరస్పర ప్రశ్నల ద్వారా సాంకేతిక అవగాహనను పెంచుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో రాడార్ టెక్ సంస్థ ప్రతినిధి సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,ప్లేసెమెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్

కలికిరి మేజర్ న్యూస్ : మండల పరిధిలో ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేయాలని, విధుల నిర్వహణలో నిర్లిప్తత, అలసత్వం పనికి రాదని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలికిరి మండలంలో కలెక్టర్ పర్యటన చేసి వివిధ పథ కాల అమలు తీరును పరిశీలించారు. ఇందులో భాగంగా కలికిరి ఎంపీడీవో కార్యాలయాలలో పిజిఆర్ఎస్, అపార్ ఐడిజారీ, గృహ నిర్మాణ ప్రగతి, నవశకం పోర్టల్‌లో బ్యాంక్ అకౌంట్ ఆధార్ లింకేజీ, స్కిల్ సెన్సస్ కార్యక్రమా లపై సంబంధిత అధికారులైన తాసిల్దార్, ఎంపీడీవో, మండల సర్వేయర్లు, వీఆర్వో, ఎంఈఓ, హౌసింగ్ ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, పరిష్కరించినవి ఎన్ని, పరిష్కారం చేయాల్సినవి ఎన్ని, పెండింగ్ ఉండడానికి గల కారణాలు ఏమిటి, వాటి ని ఎప్పటి లోగా పరిష్కరించాలి, తీసుకున్న చర్యలుపై తాసిల్దారు, వీఆర్వోలతో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఇల్లు పూర్తి చేసుకోవ డానికి ఎవరికైనా డబ్బులు అవసరం ఉంటే డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని ఏపీఎంకు సూచించారు. బిఎల్ నుంచి ఆర్ఎల్ వరకు నిర్మాణంలో ఉన్న ప్రతి లబ్ధిదారు ఇంటికి వెళ్లి నిర్మాణం పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఇప్పటికే ఇండ్లు ఉన్నవారికి ఎవరికైనా పట్టా ఇచ్చి ఉంటే రద్దు చేయాలని తాసిల్దార్ను ఆదేశించారు. కలికిరిరెడ్డివారిపల్లి1 లేఔట్‌ను కలెక్టర్ అధికారులతో సందర్శించి నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలించారు. సదరు లేఔట్ లో ఎన్ని



ఇండ్లు ఉన్నాయి, ప్రగతిలో ఉన్న వాటి సంఖ్య ఎంత అని మండల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను కలెక్టర్ ప్రశ్నించగా లేఅవుట్లో 203 ఇల్లు మంజూరు అయ్యా యని, 120 ఇళ్ళు ప్రగతిలో ఉన్నవని, మిగిలినవి కూడా వివిధ దశలో ఉన్నట్లు కలెక్టర్కు వివరించారు. తుది దశలో ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయిం చాలని సూచించారు. కార్యక్రమంలో మదనపల్లి, రాయచోటి ఆర్డీవోలు రాఘవేంద్ర, శ్రీనివాస్, హౌసింగ్, డ్వామా పీడీలు శివయ్య, వెంకటరత్నం, డిపిఓ బలరామిరెడ్డి, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఎంపీడీవో భానుమూర్తి రావు, ఎంఈఓ కరీముల్లా, హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాదాచార్లకు తీవ్ర ఇబ్బందిగా మారిన ఆర్ఎస్ రోడ్డు



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు స్థానిక ఆర్ఎస్ రోడ్ లో పాదయాచారులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారిన ఆర్ఎస్ రోడ్డు ఉదయం స్కూలుకు కాలేజీలకు ఉద్యోగాలకు వెళ్లే వారికి తీవ్రంగా ఇబ్బందిగా ఉందని మరియు సాయంత్రం కూడా తిరిగి మళ్లీ స్కూల్స్ వదిలిన తర్వాత ఆఫీసులు వదిలిన తర్వాత ఇదే ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని దయచేసి పంచాయతీ అధికారులు పట్టించుకోని ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

# సభ్యత్వ నమోదులో రాజంపేటను ప్రథమ స్థానంలో నిలపాలి

## సుగవాసి బాల సుబ్రహ్మణ్యం




రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ కూచివారిపల్లిలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగ వాసి బాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. అనంతరం సుగవాసి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సభ్యత్వం పొందిన కార్యకర్తకు ఇన్సూరెన్స్ ద్వారా ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేస్తుంది. రాష్ట్రంలోనే రాజంపేట నియో జకవర్గంలో టీడీపీ సభ్యత్వన్ని ఎక్కువ మంది కార్యకర్తలకు ఇప్పించి ప్రథమ స్థానంలో నిల పాలని అన్నారు. వంద రూపాయల సభ్యత్వానికి అయిదు లక్షల ఇన్సూరెన్స్ టీడీపీ సభ్యత్వం తీసుకుంటే మీ కుటుంబానికి అండగా ఉంటుంది. కుటుంబాల కోసం సీఎం అలోచించి 2లక్షలు ఉన్న భీమను 5లక్షలకు పెంచి నార న్నారు. కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మినారాయణ, గీతాంజలి రమణ, రవి, బ్రహ్మయ్య, రామనర్సిం హులు, వెంకటయ్య, కిషోర్, జగదీష్, నరసింహ, రవి, రాజశేఖర్, సంజీవరావు, శామీర్‌భాష, రమణ, నరసింహులు, శ్రీలత, రమాదేవి, శాంత కుమారి, సరస్వతి, విజయ, కూచివారిపల్లి గ్రామ ప్రజలు, మహిళలు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం విజయవంతం చేయండి



పుల్లంపేట, మేజర్ న్యూస్ రాజంపేట పార్లమెంట్ పరిదిలో రాజంపేట విభిన్న ప్రతిభావంతులు సేవా సంఘం ఆద్వర్యంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతులు దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. మండల పరిధి లోని విభిన్న ప్రతివాంతులు పాల్గొని విజయవంతం చేయాలని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్‌ఖాదర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో పాల్గొని విభిన్న ప్రతిభావంతుల ఐక్యతను చాటాలని అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పుల్లంపేటలోని ఎస్‌బివిడి సభ ప్రాంగణంలో పుల్లంపేట సమైక్య సేవా సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలియజేశారు. ఈ సమా వేశంలో పుల్లంపేట అధ్యక్షుడు మల్లు సుబ్బనరసారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవమునకు విభిన్న ప్రతిభా వంతులు పాల్గొనాలని అందరు సమిష్టిగా కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయాలనీ కోరారు. సమావేశంలో రాజంపేట ఉపాధ్యక్షుడు ఖాదర్ బాషా, సభ్యులు వెంకటప్రసాద్, షమ్మీ ,పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం ఉపాధ్యక్షుడు వాహీద్, కోశాధికారి నరసింహులు, బాలాజీ, శీను పాల్గొన్నారు.

# స్కాట్ విద్యార్థులు ఆదర్శంగా నిలవాలి




రామాపురం, మేజర్‌న్యూస్: స్కాట్ అండ్ గైడ్ విద్యార్థులు క్రమ శిక్షణ తో మెలిగి ఆదర్శంగా నిలవాలని జిల్లా కార్యదర్శి మడితాటి నర సింహారెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం రామాపురం ఆదర్శ పాఠశాలలో స్కాట్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కాట్ పథకాన్ని ఎగరవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్కాట్ స్థాపించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకలకు రామాపురం ఆదర్శ పాఠశాల వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి, అంకితభావం పెంపొందడానికి స్కాట్స్ అండ్ గైడ్స్ శిక్షణ తోడ్పడు తుందన్నారు. స్కాట్స్ శిక్షణ ద్వారా విద్యార్థులలో శారీరిక దారుఢ్యంతోపాటు మానసిక వికాసం అలబడుతుందన్నారు. దానితోపాటు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు, ఉన్నత విలువలు సమకూరతాయన్నారు. స్కాట్స్ అండ్ గైడ్స్ సర్టి ఫికెట్ కలవారికి జీవో నెంబర్ 27 ప్రకారం విద్యా, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర, గైడ్ కెప్టెన్లు చంద్రసేన, శివలీల, రమీజా, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల స్కాట్ అండ్ గైడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన యల్లటూరు శ్రీనివాస రాజు



రాజంపేట, మేజర్‌న్యూస్: రాజంపేట పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం రాజంపేట పార్లమెంట్ జనసేన సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు సందర్శించారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లను పర్యవేక్షించి, స్వయంగా ఆహార నాణ్యతను పరిశీలించారు. పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న భవనాలను వాటి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదుకు బ్రహ్మరథం

## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా బాబు

రాజంపేట, మేజర్ న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగుతుందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి (మేడా బాబు) అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్న మేడా భవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వాలు ప్రారంభించిన పది రోజుల్లోనే పదివేల సభ్యత్వాలను మేడా విజయ శేఖర్ రెడ్డి రెఫెరల్ ర్యాంక్ నెంబర్‌తో ఇప్పటివరకు 8430 సభ్యత్వాలు నమోదు చేయడం జరిగింది అన్నారు. ఇప్పటివరకు రాజంపేట నియోజకవర్గంలో పదివేల సభ్యత్వాల మైలురాయిని దాటడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే రాజంపేట నెంబర్ 2 స్థానంలో ఉండడం అభినందనీయం అన్నారు. ప్రధానంగా మేడా కుటుంబం పై ఉన్నటువంటి అభిమానంతో ప్రజలు ఉత్సాహంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు.ఈ సభ్యత్వాలు నమోదుకు



సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు అన్నివేళలా అందు బాటులో ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ముద్ద ఆదిశేష రెడ్డి, రాజంపేట పట్టణ తెలుగు యువత అధ్యక్షులు రాముయాదవ్, రాజంపేట అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షులు చీనేపల్లి హరీష్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలి

### పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశంలో దిశానిర్దేశం చేసిన జిల్లా ఇన్‌చార్జి ఎస్.పి విద్యాసాగర్ నాయుడు





కడప క్రైం, మేజర్‌న్యూస్ : జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలని జిల్లా ఇంచార్జ్ ఎస్.పి వి.విద్యాసాగర్ నాయుడు పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఇంచార్జ్ ఎస్.పిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పోలీస్ అధికారులతో పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎలాంటి సమస్యలు గుర్తించినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టేవారిపై నిఘా ఉంచాలని, అలంటి పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం)లో వచ్చే ఫిర్యాదులను అత్యధిక ప్రాధాన్యతతో నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు, అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, జిల్లాలోని డి.ఎస్.పి కడప వెంకటేశ్వర్లు, సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

## లారీ, ద్విచక్ర వాహనం ఢీ – భార్య భర్త మృతి



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కడప తాడిపత్రి జాతీయ రహదారి వల్లూరు, కొప్పోలి గ్రామాల మధ్య శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ఎదురుగా లారీ ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో భార్యా భర్తలు మృతి, విషయం తెలుసుకున్న వల్లూరు ఏఎస్ఐ ప్రసాద్ వెంటనే పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు, ఈ సందర్భంగా పోలీసులు ఇచ్చిన వివరాల మేరకు మృతులు కడప ప్రకాష్ నగర్‌లో నివాసం ఉంటున్నారు, మృతుడు బాకరాపేట 11వ బెటాలియన్ కానిస్టేబుల్ జాన శివ శంకర్ భార్య శైలజలుగా గుర్తించారు, వీరు గురువారం కమలాపురం మండలం చదిపిరాల గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లి వస్తుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే భార్య శైలజ మృతి చెందింది, గాయాలైన భర్త బెటాలియన్ కానిస్టేబుల్ శివ శంకర్‌ను 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్‌కు తీసుకెళ్తుండగా దారి మధ్యలో మృతి చెందాడు, మృతి చెందిన వారికి ఇద్దరు పిల్లలు, విగ్నేష్, రిత్విక్ సాయి, మృతులను కడప రిమ్స్‌కు పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.

## ఉచిత పరీక్షలు సద్వినియోగం చేసుకోండి

### వైద్య అధికారి వినయ్ కుమార్.




బద్వేల్, మేజర్‌న్యూస్: క్యాన్సర్ పై ఉచిత పరీక్షలు సద్వినియోగం చేసుకొని ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని తొట్టిగారి పల్లె వైద్య అధికారి వినయ్‌కుమార్ అన్నారు. పట్టణంలో గురువారం నేషనల్ క్యాన్సర్ అవేర్నెస్‌డే సందర్భంగా ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలిలో వైద్య సిబ్బంది బ్యానర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యా ధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ నవంబర్ 14 నుండి వైద్య సిబ్బంది క్యాన్సర్ పై ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ పై ముందస్తు పరీక్ష, క్యాన్సర్ నుండి రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే ఎన్‌సిడిసిడి 3.0 రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ జబ్బులను గుర్తించి వారికి మెరుగైన చికిత్స ఉచితంగాచేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోఈ సర్వే వారానికి మూడు రోజుల తో పాటు దాదాపు 9 నెలలు సర్వే నిర్వహిస్తారన్నారు. సర్వే నిర్వహిస్తున్నప్పుడు ప్రజలు వైద్య సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేంద్రనగర్ వైద్యాధికారి శ్రీనివాసులు, కోట వీధి వైద్య అధికారి సౌమ్య, గాంధీనగర్ వైద్యాధికారి శరత్ చంద్ర, ఏఎన్ఎం, సిహెచ్వోలు, వైద్య సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ప్రజా సమస్యల పరిష్కార దిశగా బద్వేల్ ఎమ్మెల్యే సుధా..!



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గ లోని ప్రజా సమస్యలపై పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గురువారం డాక్టర్ ఎమ్మెల్యే సుధా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడు తూ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డా.దాసరి సుధ నియోజకవర్గంలోని పలుమండలాల నాయకులు, కార్యకర్తలు వారి గ్రామంలోని సమస్యలను కార్యాలయంలోని ఎమ్మెల్యేను కలిసి వివరించారు. ప్రజలిచ్చిన సమస్యలపై ఆరాతిసి అనంతరం సంబంధిత అధి కారు లకు ఫోన్ చేసి ప్రజా సమస్యల్ని సత్వరమే పరి ష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా పట్టణంలో దళత సంఘాలు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చెయ్యనున్న రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు గురించి కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి ఈ విషయంపై చర్చించడం జరిగిందని అందుకు నిర్మాణ ఏర్పాట్లు సంబంధించి నా వంతు పూర్తి సహాకారము ఉంటుందని కమిటీ సభ్యులకి తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయ కులు పెద్ద పోలి రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి,కేశవ రెడ్డి,రఘు రామ రెడ్డి,కౌన్సిలర్స్ రమేష్ బాబు, ఓబుల్ రెడ్డి,ఆసుపత్రి కమిటీ మెంబర్ నారాయణ ప్రముఖ దళిత సంఘనాయకులు చెంద్రాయుడు మునెయ్య ప్రముఖ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదు ఉంటే కుటుంబానికి భరోసా

### తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుడి పాలెంలో గురువారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మద్దూరు వెంకటరామిరెడ్డి అధ్యక్షతన, గంగాధర్ రెడ్డి మునయ్య ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అంటే అది కేవలం గుర్తింపు మాత్రమే కాదని అది ఒక కుటుంబానికి భరోసా లాంటిదని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రాధాన్యత వివరిస్తూ తెలుగుదేశం పార్టీ లో వంద రూపాయల సభ్యత్వంతో తీసుకుంటే రెండు సంవత్సరాల పాటు రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని వివరిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం



కమలాపురం,మేజర్ న్యూస్ : ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినం సందర్భంగా కమలాపురంలోని డిగ్రీ కళాశాల(స్వ)లోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్. గిరీష్ ఎంబిబిఎస్ ఎండి , ఎమ్మెస్ ఆంకాలజీ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు . ఈ సందర్భంగా డాక్టర్ విద్యార్థులకు వివిధ రకాల క్యాన్సర్ల గురించి, వాటి నివారణ చర్యల గురించి అవగాహనను కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బజార్లలో బండ్లపైన లభించే ఆహార పదార్థాలను తినకూడదని, ఆహార పదార్థాలను తీసుకువెళ్లే కవర్ల ద్వారా కూడా క్యాన్సర్ రావడానికి అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎమ్ లక్ష్మయ్య, సి అయ్యవారప్ప, ఇతర అధ్యాపకులు పాల్గొనడం జరిగింది..

## 104 సిబ్బంది డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి




కలసపాడు,మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలో విదులు నిర్వహిస్తున్న 104 సిబ్బంది తమ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గురువారం కలసపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదకారి డాక్టర్ కె.సాయి తేజాకు వైద్య సిబ్బంది వినతి పత్రం సమర్పించి తమ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో104 డీఐఓ ఏం అశిఫ్ భాషా, డ్రైవర్ బ్రహ్మ 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధులకు అన్నదానం



వేంపల్లె,మేజర్‌న్యూస్: స్థానిక మధర్ థెరిస్సా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. బుధవారం ఏపిడబ్ల్యూజె ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు బండపల్లి శివకేశవరెడ్డి తండ్రి బండపల్లి పుల్లారెడ్డి 3వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం, పండ్లు–స్వీట్లు పంపిణీ చేశారు. ఏపిడబ్ల్యూజె ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ అనాథ వృద్ధులకు అన్నదానం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సమాజంలో అనాధల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బండపల్లి చెన్నకేశవరెడ్డి, మారుతి ప్రసాద్, వేమయ్య, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవ కేంద్రంను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు మండలంలోని శివపురం రైతు సేవ కేంద్రంను జిల్లా వ్యవసాయ అధికారి ఐయితా నాగేశ్వరరావు గారు సందర్శించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం జొన్న మినుము పంటలలో స సస్య రక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు రైతులకు జొన్న పంటను సందర్శించి కత్తెర పురుగు నివారణకు డెలిగేట్ లేదా బార జెడ్2.5 ఎం.ఎల్ నీటికి కలిపి పిచికారి చేయాలని ఆముదము బంతి లాంటి ఎర్ర పంటలను జొన్న మొక్కజొన్నలలో  చుట్టూ కంచపంటగా వేసుకోవాలని సూచించారు. మినుములో లద్దపురుగు నివారణకు ఫ్లూ బెండమైడ్ 2.0ఎంఎల్ లీటర్ నీటికి కలిపి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు అనంతరం ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ల్యాబ్ ను సందర్శించి విత్తనా మరియు ఎరువుల నమూనా పరీక్షల ఫలితాలు మరియు పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఏడిఏ కృష్ణమూర్తిగారు ఏవో పసల ప్రసన్న, రైతు సేవా కేంద్రం సిబ్బంది హరిత బేబీ దేవి, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



కాశినాయన, మేజర్‌న్యూస్ : శ్రీ అవధూత కాశినాయన మండలంలోని సావిశెట్టిపల్లిలో గురువారం రీ- సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై తహశీల్దార్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో అక్కెంగుండ్లకు సంబంధించి గ్రామ సభ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సీపీఎం మండల కార్యదర్శి పోలయ్య తెలంగాణ ప్రాంతానికి చెందిన కొందరు ప్రభుత్వ భూములు ఆక్రమించారని వాటిని రద్దు చేసి పేదలకు పంపిణీ చేయాలని వినతి పత్రం అందించారు.

# రైతు సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ గ్రామసభలు



తొండూరు, మేజర్‌న్యూస్: రైతు సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తుందని రైతులు వాటిని వినియోగించుకోవాలని రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ఇ.రాజేశ్వరి అన్నారు. గురువారం  మండలంలోని సంతకోవ్వూరు, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన  రెవిన్యూ గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ భూ సర్వేలో జరిగిన లోపాలు ఉన్నట్లయితే రైతులు దరఖాస్తులు చేసుకోవాలని వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఈ గ్రామ సభలో వివిధ సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ రాఘవేంద్ర, ఆర్ ఐ ఏసోబు, వీఆర్వోఓ మధు, సాయికుమార్ రెవెన్యూ అధికారులు,రైతులు, పాల్గొన్నారు.

# ఉర్దూ భాషాభివృద్ధి, ఉర్దూ భాష సమస్యలపై సలహాలు సూచనలు చేయండి

## చీఫ్ ప్యాట్రన్ అమీర్ బాబు




కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్: కడప నగరంలోని ఎస్కేఆర్ మహిళ డిగ్రీ కళాశాలలో ఈనెల 9, 10 తేదీలలో జరగబోవు ఉర్దూ భాష జాతీయ సెమినార్‌లో చర్చించుటకుగాను ఉర్దూ భాషాభివృద్ధి, ఉర్దూ భాష, ఉర్దూ పాఠశాలల, కళాశాలల, విశ్వవిద్యాలయాలలో ఉన్న సమస్యలపై చర్చించుటకు సలహాలు, సూచనలు పంపించవలసినదిగా ఉర్దూ భాష అభిమానులకు జాతీయ సెమినార్ చీఫ్ ప్యాట్రన్ అమీర్ బాబు కోరారు. గురువారం ఉదయం రహమతియ ఫంక్షన్ హాల్‌లో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమీర్ బాబు మాట్లాడుతూ సలహాలు సూచనలు అంజుమన్ తరఖి ఉర్దూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ హిదాయతుల్లా సెల్ నంబర్ 9000757727కు పంపించాలని కోరారు. జాతీయ సెమినార్‌లో భాగంగా 9వ తేదీ ఉదయం ప్రజా ప్రతినిధులతో ప్రారంభ సభ, మధ్యాహ్నం ఉర్దూ భాషాభివృద్ధిలో ప్రభుత్వం యొక్క పాత్ర, సాయంత్రం సెషన్‌లో ఉర్దూ భాషాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర, రాత్రి జాతీయ కవి సమ్మేళనం, పదో తేదీ ఉదయం ఉర్దూ భాషాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర, మధ్యాహ్నం ఉర్దూ భాషాభివృద్ధిలో ఉర్దూ సంఘాల పాత్ర, సావనీర్,  వివిధ రచయితల పుస్తకాల ఆవిష్కరణ, పరిశోధన పత్రాల సమర్పణ కార్యక్రమాలు జరుగుతాయని  ఉర్దూ భాష అభిమానులు అందరూ తప్పక హాజరై జయప్రదం చేయాలని అమీర్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అబ్దుల్ సత్తార్ సాహిర్ , సభ్యులు అష్రఫ్ అలీ ఖాన్,  నజీర్ అహ్మద్, సయ్యద్ రహమతుల్లా , సిరాజ్ బుఖారి, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

# జూదరులు అరెస్ట్, కేసు నమోదు

## ఎస్ఐ కొండారెడ్డి

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డికి వచ్చిన సమాచారం మేరకు హెడ్ కానిస్టేబుల్ దుర్గా మోహన్, పోలీస్ సిబ్బంది కలసి  పోరుమామిళ్ల మండలం, టేకూరు గ్రామం, గాజా బావి దగ్గర గల కంప చెట్ల వద్ద పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేస్ది వారి వద్ద నుండి రూ..11000ల నగదును, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని వారి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ఆచార్య ఎన్.జి. రంగా జయంతి



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందులలోని "ఆహార విజ్ఞాన శాస్త్ర,  సాంకేతిక కళాశాల" లో "ఆచార్య ఎన్.జి. రంగా జయంతి " కార్యక్రమం గురువారం 07 నవంబరు  జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.మాధవ  ఇతర అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు ఆచార్య ఎన్.జి. రంగా  చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.మాధవ  మాట్లాడుతూ ఎన్.జి. రంగా రైతులు, కౌలుదారులు, వ్యవసాయ కూలీలు, దళితులు, ఇలా గ్రామీణ ప్రాంతాలలో తరతరాలుగా పేదరికంలో నలిగిపోతున్న ప్రతి రంగం వారి కోసం పని చేసారు అని అన్నారు. వ్యవసాయ రంగానికి మేలు చేసారని అని తెలిపి, రైతుల హక్కుల పరిరక్షణ చేసిన వారిలో ఎన్.జి. రంగా గారి పేరు అగ్రస్థానాన ఉంటుందని పేర్కొన్నారు, అందుకే ఎన్.జి. రంగా  పేరును మన వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పేరు పెట్టడం జరిగింది అని అన్నారు. కార్యక్రమంలో ఎన్.జి. రంగా జీవిత చరిత్ర గురించి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.మాధవ, డాక్టర్ నివేదిత, అధ్యాపకులు  అరుణ, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ జాకిర్ బాషా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములలో మండల మహిళా సమాఖ్య సమావేశం



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలంలోని స్థానిక వేముల శ్రీ శక్తి భవన్ నందు గురువారం  మండల మహిళా సమాఖ్య నందు గ్రామ సమాఖ్య అసిస్టెంట్ల సమీక్షా సమావేశాన్ని ఏపియం ఆంజనేయులు ఆద్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా  వెలుగు డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆనం ద్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్వాక్రా మహి ళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి కావలసిన ఋణ సదుపాయాన్ని కల్పిం చాలని డ్వాక్రా ఉత్పత్తులు ఓపెన్ నెట్వర్క్ డిజిటల్ కామర్స్ విధానంలోకి తీసుకు రావాలని తెలిపారు. డ్వాక్రా మహిళల జీవనోపాధి మెరుగుదలకు బ్యాంకుల ద్వా రా నారి శక్తి రుణాలను ఉమెన్ లెడ్ రుణాలను పీఎం ఈజిపి పీఎం ఎఫ్ఎంఈ సబ్సిడీ రుణాలను అనుసంధానం చేయాలని ఆదేశించారు. గ్రామీణ నిరుపేద మహిళల జీవనోపాదుల మెరుగుదలకు సామాజిక పెట్టుబడినిధి శ్రీనిధి రుణాలు ఉన్నతి రుణాలను అందించి తలసరి ఆదాయం మెరుగుదలకు చర్యలు తీసుకోవా లన్నారు. డ్వాక్రా మహిళలకు చదువు చెప్పే ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు ప్రకృతి వ్యవసాయ విధానాలను మహిళా సంఘ సభ్యులకు తెలి యజేస్తూ చైతన్యం చేయాలన్నారు. 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించిన శ్రీనిధి రుణాలు బ్యాంకు లింకేజీ రుణాలు లక్ష్యాలలో ప్రగతిని పెంచాలని ప్రతి స్వయం సహాయక సంఘం ఏ గ్రేడ్ సాధించే విధంగా గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ డిఆర్డిఏ వెలుగు ఆంజనేయులు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు జ్యోతి జైపాల్  హరికృష్ణ నాగేశ్వరి గంగరాజు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ సమైక్య అసిస్టెంట్లు ఐసిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జి విఆర్ఓగా నరహర మూర్తి బాధ్యతలు



తొండూరు, మేజర్‌న్యూస్ :తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్వోఓ ముని ప్రసాద్ ముద్దనూరు మండలం కోర్రపాడు గ్రామానికి బదిలియ్యార్ను ఆయన స్థానంలో తొండూరు గ్రామానికి విధులు నిర్వహిస్తున్న యస్ యస్ నరహర మూర్తి ఇనగలూరు గ్రామ ఇన్చార్జి విఆర్వోఓగా గురువారం ఉదయం బాధ్యతలు చేపట్టార్ను ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని రైతులు,ప్రజలకు నిత్యం అందుబా టులో ఉంటానన్నారు. రెవిన్యూశాఖకు సంబంధించి అవసరమైన పత్రాలను అందరికి అందించేందుకు కృషి చేస్తానన్నారు.

# స్మశాన వాటికకు దారి ఏర్పాటు

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని హిందూస్మశాన వాటికకు ఎన్నాళ్లగానో సమస్యగా ఉన్నటువంటి రహదారి మార్గాన్ని గురువారం నాడు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మండల టిడిపి సీనియర్ నాయకులు యస్ఆర్ శ్రీనివాసుల రెడ్డి తన అనుచరులతో కలిసి స్మశాన వాటికకు రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసి ఎంతోకాలంగా ఉన్నటువంటి సమస్యకు పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠంలోని పాతూరు, కొత్తూరు, వీరనారాయణపురం, జింక నగర్,రవీంద్ర నగర్ ప్రజలకు ఉన్నటువంటి స్మశాన వాటికకు ఎంతోకాలంగా రోడ్డు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్న విషయం తమ దృష్టికి రాగానే ఈ విషయాన్ని మా ఎమ్మెల్యే కి విన్నవించుకోగా వారి ఆదేశాల మేరకు రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోలా శ్రీనివాసులు,సారే రామానాయుడు, సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి సునీల్  ఎమ్మార్పీఎస్ నాయకులు నారాయణ,చలపతి, తదితరులు ఉన్నారు.

# పరిమిషన్ ఇచ్చారు పరిశుభ్రత మరిచారు




చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం టపాసుల దుకాణదారులకు పంచాయతీ ఫైర్ రెవెన్యూ సిబ్బంది పర్మిషన్ ఇవ్వడం వరకే బాధ్యత అని ఉన్నట్టుంది పర్యావరణానికి హానికర వస్తువులు కూడా కచ్చితంగా టపాసుల దుకాణ దారులు దగ్గర ఉంటాయి అని అలాంటప్పుడు ప్రదేశంలో పరిశుభ్రతగా ఉంచవలసిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారుటపాసుల దుకాణాలు ఏర్పాటు చేసిన ప్రదేశంలో పూర్తిగా అపరిశుభ్రతగా ఉంది అక్కడ ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించే నాధుడే లేడు పంచాయతీ అధికారులైన తక్షణమే స్పందించి పరిసరాల పరిశుభ్రతకు ప్రాముఖ్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది అక్కడ పరిశుభ్రతకు అధికారుల బాధ్యత తీసుకోవాలనా లేక టపాసుల దుకాణదారులు ఏర్పాటుచేసిన వ్యక్తులు చర్యలు తీసుకోవాలనా అనే ప్రశ్న ఉత్తమవుతుంది స్థానికంగా ఉన్న యువకులు ఇలా పరిశుభ్రత పైన నిర్లక్ష్యంగా ఉండడం మంచిది కాదని అది తమకు చాలా ఇబ్బందికరంగా ఉందని తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసిన ప్రదేశంలో ఉన్న చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు

# డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు డీఎస్సీ (సెకండ్ గ్రేడ్ టీచర్స్) పరీక్షలకు ఉచిత శిక్షణ కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా వెనుకబడిన తంగతుల అధ్యయన కేంద్రం అన్నమయ్య జిల్లా సంచాలకులు సందప్ప ఒక ప్రకటనలో తెలిపారు. అన్న మయ్య జిల్లాకు చెందిన నిరుద్యోగ బిసి, ఎస్సి, ఎస్టి, అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం లక్ష రూపాయలలోపు ఉండి, టిటిసి, టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చువన్నారు. ఉచిత శిక్షణ తరగతుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థు లను మెరిట్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక చేయ బడును. శిక్షణ కాలం 60 రోజులు. ఎంపిక కాబడిన అభ్యర్థులకు కోచింగ్ తో పాటు స్టడీ మెటీరియల్ ఇవ్వబడును. అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు ఎస్ఎస్సి, ఇంటర్ టిటిసి మార్కుల జాబితాలు, కుల, ఆదాయ, ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు జతపరిచి సంచాలకులు, ఏపీ బీసీ స్టడీ సర్కిల్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారి కార్యాలయం, రూమ్ నెంబర్ 5, బ్లాక్ నెంబర్ 1 , ఎస్టి గురుకుల విద్యాలయం వెనుక, ఓదివీడు రోడ్డు, అన్నమయ్య జిల్లా నందు 12-11-2024 తేదీలోపు అందజేయవలెను. ఇతర వివరముల కోసం 9885021440, 9989039216, నెంబర్లను సంప్రదించగలరు.

# ప్రభుత్వ ఆదేశాల సైతం లెక్కచేయని అన్నమాచార్య విశ్వవిద్యాలయం




రాజంపేట, మేజర్ న్యూస్ బీరాజంపేట పట్టణంలో స్థానిక ఐటిఐ కాలేజ్ ఆవరణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను సైతం లెక్కచేయకుండా అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో విద్యార్థులను ఫీజులు కట్టాలని వేధింపులకు గురి చేస్తున్నారు. కళాశాల ఫీజులు కట్టలేక విద్యార్థులు రూములకే పరిమితం అవడం జరుగుతుంది. తక్షణమే జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్ స్పందించి అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ట్యూషన్, బిల్డింగ్, మెయింటినెన్స్ సంబంధం లేకుండా తక్షణమే పరీక్ష ఫీజులు కట్టించు కోవాలని ఆదేశాలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐగా కోరుతున్నాము. విద్యార్థుల తల్లిదం డ్రులు సైతం డబ్బులు కట్టలేక విద్యార్థులను ఎగ్జామ్ ఫీజు చెల్లించి నెల సమయం అడిగినా కూడా ఎటువంటి సంబంధం లేదు. ఫీజు రియంబర్స్మెంట్ కళాశాల అకౌంట్కు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తే తిరిగి తల్లిదండ్రులు చెల్లిస్తామని చెబుతూన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కళాశాల అకౌంట్లోకి డబ్బులు వేస్తామని చెప్తున్నప్పటికీ అన్నమాచార్య కళాశాల యాజమాన్యం మాత్రం విద్యార్థులకు వేధింపులు మాత్రం తప్పడం లేదన్నారు. తక్షణమే కలెక్టర్ స్పందించి అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఫీజుల వేధింపుల నుండి విద్యార్థులను కాపాడాలని ఎస్ఎఫ్ఐ అన్నమయ్య జిల్లా కమిటీ తరపున కోరుతున్నామన్నారు. లేనిపక్షంలో అన్నమాచార్య విశ్వవిద్యా లయాన్ని విద్యార్థులను చైతన్యం చేసి దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తా మన్నారు. ఈ సమావేశంలో రాజంపేట ఎస్ఎఫ్ఐ నాయకులు సూర్య వర్ధన్, వినోద్, పవన్, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ఆధ్వర్యంలో కార్తీక మాస వారోత్సవాలు




రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మందరం రాచపల్లిలో కార్తీక మాస వారోత్సవాలను నిర్వహించనున్నారు. టీటీడీ మన గుడి కార్యక్రమాలలో భాగంగా ఈనెల 11 నుండి 17 వరకు ప్రతిరోజు సాయంత్రం ధార్మికోపన్యాసాలు, భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మందరం రాచపల్లి ఉమామహేశ్వర ఆలయ కమిటీ ప్రతినిధి సంపత్ కృష్ణయ్య జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపి బాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, ఆధ్యాత్మిక ప్రవాచకులు కొత్త నరసింహులు గురువారం సాయంత్రం కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం నుండి ఆదివారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటలకు ఆధ్యాత్మిక ప్రవచనం, అనంతరం శివనామస్తోత్ర పారాయణం కార్యక్రమాలు, భజనలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సంపతి నరసింహులు మిరియం చిన్నయ్య బండారు వెంకటరమణ పెంచలయ్య సంగరాజు నవీన్ రాజు నర్సమ్మ ఆది లక్ష్మమ్మ తాళ్లపాక రాజయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులు అక్రమ రవాణాపై ఉక్కుపాదం : సీఐ వెంకటేశ్వర్లు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అనుంపల్లి దగ్గర ఉన్నజిల్లా సరిహద్దు చెక్పోస్ట్ వద్ద పటిష్టమైన భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని ఎలాంటి అక్రమ రవాణా జరిగిన కఠినమైన చర్యలు తప్పవని కోడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిఘా పటిష్టం చేసామని ప్రతి ఒక్కరూ కచ్చితంగా నిబంధనలు అనుగుణంగా నడుచుకోవాలని కచ్చితంగా ద్విచక్ర వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరి అని ఎవరు కూడా మద్యం సేవించిడ్రైవింగ్ చేయకూడదని ద్విచక్ర వాహనాలలో ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని ఆయన హెచ్చరించారు నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుక అక్రమ రవాణా జరిగిన మితిమీరిన వేగంతో ప్రయాణించడం చాలా ప్రమాదకరమని మైనర్లు అసలు డ్రైవింగ్ చేయకూడదని అన్నింటి పైన కూడా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన తెలియజేశారు ప్రత్యక్షంగా సరిహద్దు చెక్పోస్ట్ వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు వాహనదారులకు ఆయన తెలియజేస్తూ పోలీసులకు కూడా మీరు సహకరించాలని కోరారు కోడూరు నియోజకవర్గంలో ఉద్యోగ ధర్మాన్ని ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ఆయన అనుసరించిన విధానం ఇతరులకు ఆదర్శప్రాయ మని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు

# ఓ సారూ! నిబంధనలు తెలియవా?

(మొదటి పేజీ తరువాయి)



ఎన్ని నిబంధనలు ఉన్నా అభివృద్ధి కంటే ఆధిపత్యమే మండలంలో అధికం గా కనిపిస్తుందని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

**నియోజవర్గ నాయకుడిని నేను ఆహ్వానించలేదు**

రాజంపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు సుగవాసి బాల సుబ్రమణ్యం, లోపలికి వచ్చిన ఇతర నాయకులను తాను ఆహ్వానించ లేదని, ఎవరు ఆహ్వానించారు తనకు తెలియదని సుండుపల్లి ఎంపీడీవో తెలియ జేశారు. స్థానిక నాయకులు ఆహ్వానిస్తే ఆయన వచ్చారని, సమా వేశంలోకి వచ్చిన సంబంధంలేని నాయకులను అప్పుడే బయటికి పంపించామని ఆయన తెలియజేశారు. అయితే స్వయంగా ఎంపీడీవోనే టిడిపి నాయకులకు వేదిక పైకి ఆహ్వానించి స్వాగతం పలికి కూడా తనకు సంబంధం లేదని చెప్తున్నాడు చూస్తుంటే ఈయన ఆధ్వర్యంలో సుండుపల్లి అభివృద్ధి ఎలా జరుగుతుందో ఇట్టే అర్థమవుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని ఎంపీడీవోని ప్రశ్నించగా తనకేం సంబంధం లేదని, తను వీడియో కాన్ఫరెన్స్ లో ఉన్నానని ఫోన్ పెట్టేయడం చూస్తుంటే ఇలాంటి అధికారి మండల అభివృద్ధికి ఏమాత్రం పాటుపడతారో ఇట్టే అర్థమవుతుంది.

**సమస్యలు పక్కకు, విమర్శలు ముందుకు**

సుండుపల్లి మండల సర్వసభ్య సమావేశంలో సమస్యలు పక్కకు పోయి విమర్శలు ముందుకు రావడం, సమస్యలను ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తే వారిపై దురుసుగా వ్యవహరించడం, సమస్యలకు పరిష్కారం చూపడం కంటే తన బలం ఎంత అని నిరూపించుకునేందుకు అధికారులు నాయకులు పోటీ పడటం చూస్తుంటే అభివృద్ధి మాత్రం ప్రజలకు అందుకు పోయిన పర్వాలేదు తమకు మాత్రం సమావేశం మమ అనిపిస్తే చాలు అనే చందంగా సమావేశం నిర్వహించారు. మరి సుండుపల్లి ఎంపీడీవో ఎందుకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారో, ఎందుకు అంత మంది పోలీసులను మోహరించారో, ఎందుకు సమావేశానికి సంబంధం లేని వ్యక్తులను సమావేశంలో కూర్చో పెట్టారో తెలియదు కానీ ఎంపీడీవో తీరుతా నిబంధనలు మారు తున్నాయి కానీ సుండుపల్లి అభివృద్ధి మాత్రం మారడం లేదు. మరి చూడాలి ఉన్నతాధికారులు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకుంటారో లేక మనవాడే కదా అని చూసి చూడనట్లు వ్యవహరిస్తారో.

# ఆచార్య ఎన్.జి.రంగా జన్మదిన వేడుకలు




కలికిరి మేజర్న్యూస్: కె.వి.కె. కలికిరి నందు ఆచార్య ఎన్.జి. రంగా జన్మదినాన్ని పురస్కరించుకొని కెవికె కలికిరి నందు వేడుకలు ఈరోజు ఘనంగా వేడుకలు జరిపారు. మొదటగా హాజరై ఎన్.జి.రంగా చిత్రపటానికి ప్రోగ్రాం కోర్డినేటర్ డా.మంజుల, శాస్త్రవేత్తలు, రైతులు కెవికె సిబ్బంది విద్యార్థులు పూలమాలలతో నివాళులు అర్పించారు. డాక్టర్ కె.మంజుల మొదట గా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విద్యాలయంగా విద్యార్థులకు రైతులకు 1964 సంవత్సరం నుంచి 1996 వరకు సేవలందించి 1996 నుంచి ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విద్యాలయంగా రూపొందింది అని చెప్పారు. శాస్త్ర వేత్తలు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ పీరు సాహెబ్, డాక్టర్ మాధురి, సోమశేఖర్ బాబు డాక్టర్ కె.నవీన సిబ్బంది ఆచార్య ఎన్.జి.రంగా పార్లమెంటేయన్గా రైతు బాంధవుడిగా అందించిన సేవలను వివరిస్తూ రైతాంగానికి తదుపరి చేయాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా అభ్యుదయ రైతు పి. రత్న శేఖర్ రెడ్డికి సన్మానం నిర్వహించారు. రత్నశేఖర్రెడ్డి తను అవలబించే ఆధునిక వ్యవసాయ పద్ధతులను గూర్చి తను నిర్వహి స్తున్న వంద రకాల పండ్ల తోటను గూర్చి రైతులకు విశదీకరించి సూచనలు ఇచ్చారు.

# అసౌకర్యాల నడుమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల






చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాదాపు జిల్లాలోని ముఖ్యమైన పాఠశాలగా గుర్తింపు పొంది అనేక రకాల కార్యక్రమాలకు నిలయమై రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉన్న ఈ పాఠశాల పరిస్థితి నేడు చూస్తే చాలా బాధాకరంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు దాదాపు 1200 మంది విద్యార్థులు పైగా విద్యను అభ్యసిస్తూ ఉంటూ ఉంటే ఇక్కడ వంటశాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు వంట పూర్తి అయిన తర్వాత విద్యార్థులకు వంటను వడ్డించవలసిన నిర్వాహకులు విద్యార్థులకు దగ్గర వడ్డింప చేయడం ఎంతమంది విద్యార్థులు అన్నది తెలియకుండా వంట చేయడంతో నేడు అక్కడ సందర్శించిన సూర్యా పత్రిక ప్రతినిధికి ఆశ్చర్యచికితమైన విషయాలు కనపడ్డాయి కొంతమంది విద్యార్థులకు భోజనం సరిపోక తీవ్రస్థాయిలో ఇబ్బంది పడ్డారు కనీసం అలాంటి విద్యార్థులకు వంటశాల నిర్వాహకులైన ప్రత్యేనమయ్య ఏర్పాటు చేయ లేదు ఆ విద్యార్థులు భోజనం తీసుకోకుండానే పాఠశాలకు వెళ్లారు అని తెలుస్తున్నది కనీసం భోజనం వడ్డించేటప్పుడు అయినా సంబంధిత పాఠశాల యాజమాన్యం కొంతమంది ఉపాధ్యాయులు అక్కడ ఉండి పర్యవేక్షిస్తే సమస్యలు రావు కానీ దురదృష్టం క్రమశిక్షణ అనేది అక్కడ కనబడడం లేదు విద్యార్థులు గుంపులు గుంపులుగా వెళ్లి అక్కడ భోజనం పెట్టించుకుంటున్నారు వారు తినేదానికి కూడా సరైన వసతులు లేక తీవ్రస్థాయిలో ఇబ్బంది పడుతున్నారు కొంతమంది స్టేజి దగ్గర భోజనం చేస్తూ ఉంటే మరి కొంతమంది విద్యార్థులు కాళీప్రదేశంలో కూర్చుని భోం చేయవలసిన పరిస్థితి ఉంది ముఖ్యంగా వంటశాల పరిస్థితి చాలా అగమ్య గోచరంగా దారుణంగా ఉండడం విద్యార్థుల తల్లి దండ్రులు తీవ్రస్థాయిలో ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు వంట చేసేటప్పుడు ఇనుప రవ్వల పడిన అలాంటి ఆహారమే తమ పిల్లలు తినవలసి వస్తుందని ఇది ఎంతవరకు సమంజసం అని అటు రాజకీయ నాయకులు గానీ ఇటు అధికారులు కానీ వంటశాల పునర్నిర్మాణానికి ప్రయత్నం చేయకపోవడం శోచనీయమని ఆందోళన వ్యక్తం చేశారు మధ్యాహ్న భోజన పథకం మెనూ విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియవలసిన అవసరం ఉంది కానీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెనూ కూడా అసంపూర్ణంగా ఉండడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది పత్రికా విలేకరులు ప్రశ్నించగా లోపల ఎక్కడో రూమ్ లో మెనూ వారికి చూపించడం ఎంతవరకు సమంజసం డొక్కా సీతమ్మ లాంటి గొప్ప వ్యక్తుల పేర్లతో ఏర్పాటు చేయబడిన ఈ పథకం విమర్శల పాలవకుండా కాపాడవలసిన బాధ్యత విద్యాశాఖ అధికారుల పైన ఉంది తక్షణమే మండల స్థాయి విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకొని పిల్లలకు సరిపడే విధంగా ఆహారాన్ని తయారు చేయించవలెనని లేని పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్కు రిపోర్టు చేయవలసి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు

# నూతన గురునిలయాన్ని ప్రారంభించిన కడప కథోలిక మేత్రాసన పీఠాధిపతి గాలిబాలి




లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలోని రాయచోటి–వేంపల్లి జాతీయ రహదారిలో వెలసిన సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి ఆవరణలో నూతన గురునిలయాన్ని గురువారం కడప కథోలిక మేత్రాసన పీఠాధిపతి రెవరెండ్ డాక్టర్ గాలిబాలి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ విజయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కథోలిక గురువుగా 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని నూతన గురునిలయాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. లక్కిరెడ్డిపల్లి విచారణ గత 20 సంవత్సరములుగా దినదినాభివృద్ధి చెందుతూ ఉందని రాబోయే రోజుల్లో ఇంకా మెండుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలియజేశారు అనంతరం బిషప్ గాలిబాలి ఆధ్వర్యంలో దివ్యబలి పూజను ఘనంగా సమర్పించారు.అనంతరం చర్చి ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కడప మేత్రసన గురువులు, కన్యా స్త్రీలు, సంఘ పెద్దలు, విశ్వాసులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 20మందితో అయ్యప్ప స్వామి ఆలయ ఉత్సవ కమిటీ



మదనపల్లి మేజర్న్యూస్ మదనపల్లి పట్టణం, శివనగర్లో వెలిసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో రెండు నెలలపాటు జరిగే ఉత్సవాలను విజయవంతం చేసేందుకు 20 మందితో ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. గురువారం శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఈ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఉత్సవ కమిటీ ద్వారా రెండు నెలల పాటు ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలు, పడిపూజ, గ్రామోత్సవం, జ్యోతి దర్శనం పెద్ద ఎత్తున విజయవంతం ఉత్సవ కమిటీ కృషి చేయనున్నారు. ఎమ్మెల్యే షాజహాన్ భాష సూచనలు వరకు ఈ ఉత్సవ కమిటీని ఆలయ ఈవో రమణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఇందులో మార్పురి సుధాకర్ నాయుడు, రాజభవన్ రాజా,శివమూర్తి, భాస్కర్ నాయుడు, రమణరావు, హేమంత్, బాలకృష్ణ, మల్లెనాయక్, నాగభూషణ్ రెడ్డి,జర్మనీ రాజు, దంకనచారి సోమశేఖర్, మహేష్, కేశవ ఉన్నారు.

# యామవరం గ్రామానికి తరలివచ్చిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

## పలు రకాల పంటల తెగుళ్లపై రైతులకు అవగాహన



ముద్దనూరు మేజర్న్యూస్: ముద్దనూరు మండలంలోని యామవరం గ్రామానికి కడప జిల్లా నుండి అనేక మంది వ్యవసాయ శాస్త్రవేత్తలు తరలివచ్చారు. కడప కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆ ర్డినేటర్ డాక్టర్ వీరయ్య, అలాగే కడప ఏరువాక కేంద్రం సమన్వయ కర్త డాక్టర్ అంజయ్య కుమార్, అలాగే వ్యవసాయ పరిశోధనా స్థానం ఊటుకూరు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ శ్రీవల్లి తరలివచ్చి ఇక్కడి రైతులకు సలహాలు, సూచనలు అందించారు. ముద్ద నూరు మండలంలోని యామవరం గ్రామంలో సాగు చేసిన పలు పంటలను శాస్త్ర వేత్తలు పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కడప కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శాస్త్రవేత్త డాక్టర్ వీరయ్య, కడప ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ అంకయ్య కుమార్లు మిను ము పంటను పరిశీలించి రైతులతో సాగు వివరాలను అడిగి తెలుసుకు న్నారు. రైతులు ఇష్టానుసారంగా ఎరువులు, ,క్రిమిసంహారక మందు లు వాడరాదని సూచించారు. ముఖ్యంగా మినుము పంట ను పరిశీ లించి సీతాఫలం ఆకు వైరస్ తెగులును గుర్తించి తగు నివారణ చర్యలు పాటించాలని తెలిపారు. నివారణకు గాను డైపన్ థిరాన్ అనే మందును 1.25 గ్రాములు మరియు 13.0.45 అనే నీటిలో కరిగే ఎరువును 10 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి పిచికారి చేయాలని తెలిపారు. అలాగే మొవ్వ కుళ్లు వైరస్ తెగులు పంట కు సోకింది అని తెలిపారు. దీని నివారణకు సైహ నానుత్ర నిలి ఫ్రోల్ అనే మందును 0.6 యమ్.యల్. మరియు 13.0.45 అనే నీటిలో కరిగే ఎరువును 10 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని కోరారు. అలాగే లద్దెపురుగు ను గమనిస్తే వెంటనే 2.5 యమ్.యల్.బారజైడ్ 2.5.గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అని తెలిపారు.అలాగే ఆకుమచ్చ తెగులు నివారణకు గాను హెక్సా కొన జోల్ అనే మందును 2 యమ్ .యల్. ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని కోరారు.అనంతరం గ్రామంలో మామిడి,మరియు పలు రకాల పండ్ల మొక్కలను సాగు చేసిన పంటలను శాస్త్ర వేత్తలు పరిశీలించారు. సందర్భంగా వ్యవసాయ పరిశోధనా స్థానం, ఊటుకూరు ప్రధాన శాస్త్ర వేత్త డాక్టర్ కే.సునీల్ కుమార్, శాస్త్ర వేత్త డాక్టర్ శ్రీవల్లి మాట్లాడుతూ మామిడి తోటను పరిశీలించి సూక్ష్మ పోషకాల లోపం నివారణకు గాను మల్టీ ప్లెక్స్ 5 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని కోరారు.ఈ విధంగా 20 రోజులకు ఒక సారి చొప్పున 3 సార్లు పిచికారి చేస్తే సూక్ష్మ లోపం నివారణ ను అరికట్టవచ్చునని తెలిపారు. అలాగే మొక్క ఎదుగుదల కు చీడ పీడల బారి నుండి కాపాడుకొనుటకు గాను ఇమిడాక్లోపిడు అనే మందును 0.4 యమ్.యల్.ఒక లీటరు నీటిలో మరియు 19.19.19 అనే నీటిలో కరిగే ఎరువును 10 గ్రాములు, కార్బండిజం అనే మందును 1 గ్రాము ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. అలాగే డాక్టర్ శ్రీవల్లి మాట్లాడుతూ కొత్త సాగు కాబట్టి నేలను సారావంతం చేసుకోనుటకు పచ్చి రొట్టె పైరులను సాగు చేసి పూత దశలో భూమి లో కలియ దున్నితే మంచి ఫలితం ఉంటుంది అని తెలిపారు.అలాగే చౌడు నేల కు జిప్సం చల్లుకుంటే మంచి ఫలితం ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ శాస్త్రవే త్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు రైతులు పాటించి పంటలు సాగు చేసుకుంటే మంచి పలితం ఉంటుంది అని తెలిపారు. నత్రజని ఎరువులు పంటలకు ఎక్కువ వాడరాదు అని తెలిపారు.ఆయా పంట లకు సూచించిన మేరకు సిఫారసు చేసిన మేరకు మాత్రమే వాడుకో వాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనేకమంది ఆయా పంటలను సాగుచేసిన రైతులు పాల్గొన్నారు

# క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ




తొండూరు, మేజర్న్యూస్: తొండూరు మం డల పరిధిలోని సంతకోవ్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం కాన్సర్ పై అవగా హన ర్యాలీ నిర్వహించార్ను ఈ డాక్టర్ బి.యన్.నాయక్ మాట్లాడుతూ ఈ నెల 14వ తేది నుంచి ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరిగి 18 సం,, రాలు నిండిన ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ చేసి రోగులకు వైద్య సదుపాయం కల్పిస్తామన్నార్నుఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రామన్ కుమార్ రెడ్డి సూపర్వైజర్ సుబ్రహ్మణ్యం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నప్పగారి గడ్డ సోస్త్రీయ భూములను వెంటనే పంపిణీ చేయాలి



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలం గుడుపల్లి పంచాయతీ చెరువుకింద పల్లి సమీపంలో ఉన్ని చిన్నప్ప గారి గడ్డ సో స్త్రీయ భూములు 220 ఎకరాలు భూములను దళిత గిరిజన వెనకబడిన వర్గాలకు పంపిణీ చేయాలని నేడు భూ పోరాట సమావేశం జరిగినది ఈ సమావేశం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి కే.అంజనప్ప అధ్యక్షతన జరిగింది ఈ సమా వేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపుకృష్ణప్ప మాట్లాడుతూ గత వైయస్సార్ ప్రభుత్వంలో చెన్నప్పగారి గడ్డ శాస్త్రీయ భూములు అనంత పురం జిల్లాకు సంబంధించిన భూస్వాములు ధనవంతులు అగ్రకులాల వారికి గత ప్రభుత్వం అక్రమంగా 70ఎకరాలను కట్టుబెట్టుందని జగనన్న భూ సర్వే పేరుతో కోట్ల రూపాయలు పక్క జిల్లాకు చెందిన భూస్వాములు వైయస్సార్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులకు అప్ప జెప్పడం జరిగిందని తర్వాత దొంగ రికార్డ్స్ సృష్టించి చిన్నప్ప గారి గడ్డ భూము లు రిసర్వే పేరుతో పక్క జిల్లాకు చెందిన వ్యక్తులకు అప్పనంగా అప్ప జెప్పారని వీటి వెనక కోట్ల రూపాయలు రెవెన్యూ అధికారులు వైఎస్ ఆర్సిపి ప్రజా ప్రతినిధులు దోసుకున్నారని వారి ఆరోపించారు నేడు చెరువు కింద పల్లి సమీపంలో ఉన్న చెన్నప్పగారి గడ్డ భూముల అక్రమాలను పరిశీలించడం జరిగినది దొంగ పాసుబుక్కులు దొంగ ఆన్లైన్లో రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు మండలానికి చెందిన బహుజనలు వ్యవసాయ కూలీలు దళిత గిరిజనులు వెనకబడిన వర్గాలు ఒక సెంటు భూమి లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గతంలో 1991లో ఈ సోస్త్రీయ భూములను పేదలకు పంచాలని నాటి వామ పక్ష ఉద్యమం నడిచినదని తర్వాత గడిచిన కాలంలో పేదలకు దళితులకు వ్యవసాయ కూలీలకు సన్నకారు చిన్న కారు రైతు లకు భూములు పంచిన దాఖలాలు ఈ ప్రభుత్వాలు చేయలేదని ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం చిన్నప్పగారి గడ్డ సోస్త్రీయ భూములను పేదలకు పంపిణీ చేయాలని వారి డిమాండ్ చేశారు ఈ వెంకటస్వామి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వేమ నారాయణ నిజాం సిపిఐ నాయకులు చంద్ర నరసింహులు పాపులమ్మ కదిరమ్మ గంగులమ్మశివమ్మ రమణమ్మ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు

# 11న జరిగే ధర్నాకు తరలి రండి




కమలాపురం, మేజర్‌న్యూస్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 11వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు తరలి రావాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా యూనియన్ నాయకుడు బల్లారపు రామాంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పెద్ద దర్గా వద్ద జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారానే భవన నిర్మాణ కార్మికులకు పథకాలు అమలు చేయాలన్నారు. ఇసుక, నిర్మాణ రంగంలో ముడి సరుకుల అధిక ధరలను నియంత్రించాలన్నారు. భవన నిర్మాణంలో సెస్ రూపంలో వసూలు చేస్తున్న నిధులు, భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 11న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు మండలంలోని భవన నిర్మాణ కార్మికులందరూ తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబయ్య, అశోక్. నివాస్, వెంకట సుబ్బమ్మ. మొన్నయ్య. మెనెమ్మ, శిరీష. వాసు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలును ఘనంగా నిర్వహించాలి: సిపిఐ



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు మండలంలో సిపిఐ కోడూరు పార్టీ ఆఫీసులో పుల్లంపేట మండల కార్యదర్శి రాజబోయిన సెల్వన్ కుమార్ అధ్యక్షతన శాఖ కార్యదర్శిల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి పిఎల్ నరసింహులు. జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ సీపీఐ శతాబ్ది ఉత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహిం చాలని, పార్టీ పతాకాల ఆవిష్కరణ, సభలు, సమావేశాలు జరపాలని పిలుపునిచ్చారు.పీడిత తాడిత ప్రజల కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉందని, కమ్యూనిస్టు పార్టీ చరిత్రను వివరించాలని కోరారు. జమీందారీ, జాగీర్దారీ వ్యవస్థల రద్దు, భూ సంస్కరణ చట్టం, బ్యాంకుల జాతీయీకరణ కోసం, దున్నేవాడికే భూమి నినాదంతో సీపీఐ అలుపెంగని పోరాటాలు చేసిందని, లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసిందని అన్నారు. నిత్యవసర సరుకులు. పెట్రోల్ డీజిల్. రేట్లు పెంచి ప్రజల నడ్డి విరిసారని అన్నారు ఇప్పటికైనా ప్రజల పైన భారం మోపకుండా పెరిగే ధరలను రాష్ట్ర ప్రభుత్వమే భరించా లని అన్నారు. నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, సహాయ కార్యదర్శి మణి, కార్యవర్గ సభ్యులు సరోజి నమ్మ, ఆదినారాయణ, సుబ్రహ్మణ్యం, రాజశేఖర్, మండల కార్యదర్శిలు నాగమ్మ, శాఖ కార్యదర్శులు కృష్ణ వేణి, దుర్గ, తేజ్‌కుమార్, సిఆర్ శంకరయ్య, భాగ్యమ్మ, ఇంద్రమ్మ, సి బుజ్జమ్మ, కే అంకమ్మ వెంకటరమణ, ఆర్ దేవ్ కుమార్, సుధాకర్, వెంకటరమణ, ఎం శివ పాల్గొన్నారు.

# యువకుడు ఆత్మహత్య



నందలూరు, మేజర్‌న్యూస్: మండలం లోని పొత్తపి గ్రామం లో నువ్వుల సతీష్ (25) అనే వ్యక్తి ఉరివేసుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. మంగళవారం ఇంటిలోకి వెల్లిన యువకుడు రెండు రోజులుగా బయటికి రాలేదు. తల్లిదండ్రులు ఫోన్ చేసిన సమాధానం లేకపోవడంతో, బంధువులకు ఫోన్ ద్వారా సమాచారం సతీష్ తల్లిదండ్రులు ఇవ్వడంతో వారు వెల్లి ఇంట్లోకి చూడగా సతీష్ ఆత్మహత్య చేసుకొని ఉండడం కంటబడింది. మృతుని తల్లిదండ్రులు జీవనోపాధి కోసం కువైట్ దేశానికి వెళ్లారు. తన ఆత్మహత్యకు ఎవరు కారణం కాదని మృతుడు సూసైడ్ నోట్ రాసి ఉంచాడు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని సతీష్ ఆత్మహత్యకు గల కారణాలు దర్యాప్తు చేపట్టారు. మృత దేహాన్ని పంచనామా నిమిత్తం రాజంపేట ప్రభుత్వ హాస్పటల్ కు తరలించడం జరిగిందని ఎస్ ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# టీడీపీని భ్రష్టు పట్టించేందుకే వైసిపి నుంచి వలసలు

## వైసిపి వీరాభిమానులను పార్టీలోకి చేర్చుకోవడం వెనక వున్న ఆంతర్యం ఎంటి..?
## టీడీపీని ఓడించేందుకు పోరాడిన వారిని పార్టీలోకి చేర్చుకోవడం ఏంటి..?



వీరబల్లి, మేజర్‌న్యూస్: గత వైసిపి ప్రభుత్వంలో అడ్డదారి లో పదవులు చేపట్టి పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడి వాటి నుండి బయటపడేందుకే వైసిపి నుంచి టీడీపీలోకి వలసలు వస్తున్నా రని వీరబల్లి సొసైటీ ప్రసిడెంట్, టీడీపీ నాయకులు కల్లూరి రామ్మో హన్ రెడ్డి (బాబురెడ్డి) ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం వంగిమళ్ళలో టిడిపి నాయకులతో కలిసి విలేకరులతో మాట్లా డుతూ ఎన్నో ఏళ్లుగా టీడీపీకి వ్యతిరేకంగా వైసిపికి వీరాభిమానులుగా ఉంటూ వస్తున్న వంగిమళ్ళ, దిగువరాచపల్లి గ్రామాలకు చెందిన కొందరిని టీడీపీలోకి చేర్చుకోవడాన్ని చూస్తుంటే రెండు గ్రామాలలో టిడిపిని భూస్థాపితం చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రెండు గ్రామాలకు చెందిన వైసీపీ వారు వైసిపి నుండి టిడిపిలోకి వచ్చిన వారందరూ గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపికి పనిచేయడంతో పాటు పోలింగ్ బూత్ వద్ద వైసీపీకి సపోర్ట్ చేయాలంటూ పోలింగ్ అధికారులను సైతం భయభ్రాంతులకు పాల్పడ్డారని గుర్తు చేశారు. టిడిపి కార్యకర్తల పై ఎన్నికల ప్రచారంలో పలుమార్లు దౌర్జన్యం చేయడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఎన్నో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని వైసిపి అధికారంలోకి రాకపోవడంతో చేసిన అవినీతి, అక్రమాలు ఎక్కడ బయటపడతాయో అన్న కారణంగా తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రక్షణగా కొందరు టీడీపీలో ఉన్న వైసిపి కోవర్డులను అడ్డం పెట్టుకొని టీడీపీలోకి వచ్చినట్లు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు అయ్యాక ఈ నాయకులు వంగిమళ్ళకు చెందిన వైసిపి నాయకులను, సర్పంచ్, ఎంపీటీసీ లను చేర్చుకోవడం పట్ల దాని వెనక వున్న ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. నిజంగా టీడీపీ మీద అభిమానం ఉంటే అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో వారిని ఎందుకు టిడిపిలోకి చేర్చుకోలేదని ప్రశ్నించారు. ఎన్నో ఏళ్లుగా టీడీపీ కోసం అహర్నిశలు శ్రమించిన వారిని ఇబ్బందులకు గురి చేసి పరోక్షంగా వైసిపి ని బలోపేతం చేసేందుకు వైసిపి కోవర్ట్ నాయకులు వారిని పార్టీలోకి చేర్చుకున్నట్లు ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలను బయట పడనీయకుండా కాపాడుకొని ఇప్పుడు టీడీపీలోకి తీసుకొచ్చిన వారి సహకారంతో తిరిగి ఇప్పుడు పార్టీలోని చేరిన వారందరూ మళ్ళీ వైసీపీ లోకి వెళ్తారన్నారు. అవినీతికి పాల్పడిన ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ షాపుల డీలర్లు, వంట ఏజెన్సీ లాంటి వైసీపీకి అనుకూలంగా పనిచేసిన వారికి అండగా ఉండేందుకు టీడీపీలోకి వచ్చారని ఆరోపించారు. వైసిపి నాయకులను పార్టీలోకి చేర్చుకోవడం కన్నా టీడీపీ కోసం నిరంతరం పోరాడిన కార్యకర్తల కోసం పనిచేస్తే రాబోయే రోజుల్లో టిడిపి కి కార్యకర్తలు అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోళ్ళ సురేంద్ర, మాజీ సర్పంచ్ మల్లిఖార్జున, టీడీపీ నాయకులు ప్రతాప్ రెడ్డిలు పాల్గొన్నారు.

# నూతన సొసైటీ ప్రారంభత్సవం

కమలాపురం, మేజర్‌న్యూస్ : మండలం విభరాపురం గ్రామం నందు నూతన అమ్మ నాన్న ఫౌండేషన్ సొసైటీని ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కమలాపురం బ్రాంచ్ బ్యాంక్ అధికారి కె. విజయ్ కుమార్ ప్రారంభత్సం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజల సేవ చేసే విధంగా ఉండాలన్నారు ఎంతోమంది పేద ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని పేద ప్రజలకు సహాయం చేసే విధంగా ఉండాలని ఆయన తెలిపారు. ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ ముఖ్యం మా సొసైటీ ఉద్దేశం తల్లితండ్రులకు దూరమైన చిన్నారులకు, పిల్లలకు దూరమైన తల్లిదండ్రుల కొరకు ఈ అమ్మ నాన్న పౌండేషన్ సేవాభావంతో స్థాపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ అధ్యక్షులు బాల చెన్నయ్య జయప్రసాద్, స్వర్ణ మేరీ, లక్ష్మీదేవి, చెన్నమ్మ కేశవ, చంద్ర శేఖర్ తదితులు పాల్గొన్నారు.

# వివాహవేడుకలో పాల్గోన్న ఎమ్మెల్యే డా.దాసరి సుధ



గోపవరం, మేజర్‌న్యూస్: గోపవరం మండలం సంగసముద్రం గ్రామానికి చెందిన వై యస్. ఆర్.సి.పి నాయకుడు వర్జ కొండయ్య గారి చిన్న కుమారుడు పాలకొండ్రాయుడు గారి వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన బద్వేల్ నియోజకవర్గ శాసన సభ్య రాలు డా.దాసరి సుధ. ఈ కార్యక్రమంలో గోపవరం మండలం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, యం. పి. టి.సి సరస్వతి, నాయకులు వెంకట సుబ్బారెడ్డి, రఘురామ రెడ్డి, జె.సి.యస్ కన్వీనర్ పుల్లయ్య, రాములు, మల్లేష్ ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

# పాదయాత్రగా కొనసాగుతున్న గోవింద మాలల భక్త బృందం



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలానికి చెందిన గోవిందా మాలల భక్త బృందం గురువార రాయచోటికి చేరుకోవడం జరిగింది ఈ కార్యక్రమాల్లో భాగంగా వారి పాదయాత్ర మూడో రోజు ప్రతి ఒక్క గ్రామాలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ భక్తి శ్రద్ధలతో భక్తి పాటలతో పాద యాత్ర కొనసాగింది. వాటిలో భాగంగా ఆయా గ్రామాల ప్రజలు గోవింద స్వాములను ఘన స్వాగతం పలుకుతూ అల్పాహారంతో పాటు బోజానాలు ఏర్పాటు చేస్తున్నారు. వాటిలో భాగంగా సింహాద్రిపురం కు చెందిన శ్రీ విజయ కుమార్ శర్మ కుటుంబ సభ్యులు లు జయ గిరిజ సుజాత భారతి లు గోవింద భక్త మాలల స్వాములకు సంఘీ భావం తెలిపి వాటర్ వాటిల్లు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రధాన రహదారుల పరిస్థితి అధ్వానం



తొండూరు, మేజర్ న్యూస్: ప్రధాన రహదారుల పరిస్థితి చాలా అధ్వానంగా ఉన్నయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పులివెందుల-ముద్దనూరు ప్రధాన రహదారి మార్గమధ్యంలో ఇనగలూరు నుంచి మల్లెల గ్రామం దాటేంత వరకు వాహనదారులు ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్న ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రోడ్లపై ఏర్పడ్డ పెద్ద పెద్ద గుంతలతో రాత్రి వేళల్లో అటు వైపు వెళ్ళే వాహనదారులు గమ్యం చేరటం ప్రమాదకరంగా మారింది. ప్రతి రోజు రాత్రి,పగలు అధిక సంఖ్యలో టిప్పర్లు అధిక లోడుతో ఈ రోడ్లపై ప్రయాని స్తుండటంతో రోడ్డు ధ్వంసమై ప్రమాదకర స్థాయిలో గుంటలు ఏర్పడ్డాయి. ప్రజలు ప్రశ్నించిన ప్రతి సారి గుంతలను తాత్కాలికంగా పూడుస్తున్న ప్పటికి, అధిక లోడ్ లారిల వల్ల కొద్దీ రోజులకే తిరిగి గుంతలు ఏర్పడుతున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి అధికారులు ఇప్పటికైనా గుంతలను మట్టితో కాకుండా తారు తో పూడ్చాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ రోడ్లపై ప్రయాణించే వాహన దారులు జాగ్రత్తగా వెళ్ళాలని ప్రజలు సూచిస్తున్నారు.

# శనగ పంటలపై అవగాహనా సదస్సు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : పెండ్లిమర్రి మండలంలోని ఏనుగు వారిపల్లె గ్రామంలో శనగ పంటలపై అవగాహనా సదస్సు. సహాయక వ్యవసాయ సంచాలకులు కడప శంకర్ నాయక్ మండల వ్యవసాయాధికారి జి.పి. ఓబులేష్ ఈ కార్యక్రమాని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇసుక పల్లి రైతు సేవ కేంద్రాన్ని పరిశీలించి రాయితీపైన శనగ పంటలను పరిశీలించి రైతులకు సలహాలు,తగు సూచనలు ఇవ్వడం జరిగినది. మండల వ్యవసాయ కార్యాలయంలో సిబందికి శిక్షణ ఇవ్వడమయినది. అనంతరం రైతులకు రాయితీపైన వేరుశనగకాయలు 115 (క్వింటాలు) 40% రాయితీ పైన రైతులకు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. వేరు శనగ పూర్తి ధర క్వింటా 9600 రూపాయలు రాయితీ 3840, క్వింటా రైతువాటా 5760 కావలసిన రైతులు సంబంధిత రైతు సేవకేంద్రంలోని రిజిస్టర్ చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి గంగాధర్ రెడ్డి గ్రామా వ్యవసాయ సహాయకురాలు నాగలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# ఇసుక తవ్వకం ప్రైవేట్ ఏజెన్సీలకు కట్ట బెట్టటం తగదు

## ఏఐటీయుసీ ప్రతినిధుల డిమాండ్




కలసపాడు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పేదల అభివృద్ధికి పాటు పడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇసుక తవ్వకం ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వడం సరైన విధానం కాదని ఏఐటియుసి ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ వర్కర్ల యూనియన్ ప్రతినిధులు కలసపాడు మండల సిపిఐ కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ ,భవన నిర్మాణ కార్మికులు పిరయ్య కాశన్న రమణారెడ్డి శ్రీను తదితరులు పేర్కొన్నారు.ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఇసుకపై అన్ని రకాల పన్నులను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం కార్మికుల జీవితాల్లో వెలుగు నింపేందుకు భవన నిర్మాణ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. అన్ని రకాల పన్నులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమసంఘం బోర్డును పునరుద్ధరించాలని ఏఐటియుసి ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ నిర్మాణ వర్కర్ల యూనియన్ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆన్ని సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏటీఎం మోడల్ పంటలు




పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం ఈ కొత్తపల్లి గ్రామ పంచాయతీలో ప్రవీణ సొంత పొలంలో ఏటిఎం మాడల్ పంటలను వేయడం జరిగింది. ఏటీఎం మోడల్ పంట అంటే ఎనీటైం మనీ విధానంలో వచ్చేలా మోడల్ ఉపయోగం పంటలు ఆకుకూరల్లో 15 రోజుల నుండి ఆదాయం వస్తుందన్నారు. గడ్డ జాతి 60 నుండి 90 రోజులు ఆదాయం, అదేవిధంగా కూరగాయల్లో రెండు నెలల నుండి ఆదాయం వస్తాది నిరంతరం ఆదాయం వచ్చి ఈ పద్ధతి చిన్న సన్నకారు ప్రతి రైతులకు ఉపయోగపడుతుంది. 100 కేజీల ఘన జీవమృతం చల్లి బీజామృతంతో విత్తన శుద్ధి చేసి మొటికా, బెండ,అలసంద, చిక్కుడు, బీ న్స్, కాకర, గుమ్మడి, క్యారెట్టు, ముల్లంగి, బీట్రూటు, మెంతులు, ధనియాలు, చుక్కాకు, పాలకు, గోంగూర, కాకర, బీర, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, కందులు, ఆముదం, చుట్టూ బార్డర్ గ్రాఫ్‌గా జొన్నలు వేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌ఎ నరసింహారెడ్డి, ఎం.టి. భాస్కర్ రెడ్డి, సిఐడి సుభాన్ బి, ఐసిఆర్‌పి జయలత, ముని లక్ష్మి, శివ పార్వతి,ప్రవీణ,లక్ష్మి దేవి పాల్గొన్నారు.

# జి.ఓ11ను సవరించి కార్మికుల కనీస వేతనాలు పెంచండి

## కార్మిక మంత్రికి ఎపి విద్యుత్ కార్మిక సంఘం వినతి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: ఎపిలోని 66 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల చేయాలనీ ఎపి విద్యుత్ కార్మిక సంఘం అధ్యక్షుడు వెన్నపూస సుబ్బిరెడ్డి రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్‌కి అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. 5 ఏళ్లకు ఒక సారి జి.ఓ.ను సవరించి కనీస వేతనాలు పెంచుతూ నూతన విడుదల చేయాల్సి ఉండగా కాలపరిమితి ముగిసి 8 ఏళ్ళు దాటినా నేటికీ జి.ఓ సవరణ జరగక కనీస వేతనాలు పెరగక రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కార్మికులు తీవ్ర అసంతృప్తి లో నిరాశలో ఉన్నారని అన్నారు . ఒక్క జమ్మలమడుగు నియోజక వర్గంలోని 5 సిమెంట్, థర్మల్ పరిశ్రమల్లో సుమారు 10 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారని రాష్టంలో 26 జిల్లాలో లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి సంభదించిన కనీస వేతనాలు పెంపుదల ఉమ్మడి రాష్టంలో 19.03.2012 న జి .ఓ .11 విడుదల చేశారన్నారు. అప్పటి మార్కెట్ ధరలను పరిగణంలోకి తీసుకోని అన్ స్కిల్డ్ కార్మికుడికి 5579 రూపాయలు సెమి స్కిల్డ్‌కు 6579 రూపాయలు స్కిల్డ్‌కు 8079 రూపాయలు కనీస మూల వేతనం నిర్ణయిస్తూ 2012లో రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.11ను జారీ చేసిందన్నారు . ఇక అప్పటి నుండి 13 సంవత్సరాలు దాటినా కార్మికుల కనీస వేతనాలు పెంచలేదన్నారు . రాష్ట్ర విభజన తర్వాత ఈ కార్మికుల వేతనాల గురించి ప్రభుత్వాలు ఆలోచించక పోవడం వల్ల అతి తక్కువ వేతనాలు పొందుతున్న కార్మికులు శ్రమ దోపిడీకి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు .2012 తర్వాత నిత్య జీవితావసర వస్తువులు , వైద్య ఖర్చులు , పిల్లల చదువులు , బట్టలు ఇతర ఖర్చులు విపరీతముగా పెరిగిపోయాయన్నారు. కానీ వేతనాలు మాత్రం పెరగలేదన్నారు . కార్మికుల కుటుంబాల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి 10 ఏళ్లకు వేతన సవరణ జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రతి 5 ఏళ్లకు వేతన సవరణ ఉంటుందని కానీ అతి తక్కువ వేతనాలు పొందుతున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు మాత్రం 13 ఏళ్లుగా ఎటువంటి సవరణకు పెంపుదకు నోచుకోలేదన్నారు . 2017 సంవత్సరము లో అనేక దపాలు కార్మిక శాఖా మంత్రిని , అధికారులను కలిసి కనీస వేతనాల గురించి వత్తిడి చేయడం జరిగింది . ఆ వత్తిడి మేరకు అక్టోబర్ 3 2017 న అప్పటి లేబర్ కమిషినర్ కనీస వేతనాల పెంపుదల మీద ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. తర్వాత ఏ అదృశ్య శక్తీ అడ్డుపడ్డదో తెలియదు కానీ నేటికీ కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల జరగలేదని మంత్రికి వివరించారు. గత 10 సంవత్సరాల్లో సంవత్సరాల్లో 3 సార్లు కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ లు , సభ్యులు మారారని కానీ ఈ సలహా మండలి కూడా కార్మికుల వేతనాల గురించి ఆలోచించక పోవడంబాధాకరమన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా కార్మికుల కనీస వేతనాలను పెంచి కార్మికుల జీవితాల్లో వెలుగు నింపాలని కోరుతున్నామన్నారు.ఈ సమస్య మీద స్పందించిన మంత్రి అధికారుల నుండి రిపోర్ట్ తెప్పించవలసిందిగా తన పి .ఏ ను ఆదేశించారు మంత్రిని కలిసినవారిలో యూనియన్ నాయకులు యం .మోహన్ రావు , యస్ .జి. శేఖర్, వి .గంగయ్య, యస్ .కె షంషేర్ వలి, డి.పుల్లారెడ్డిలు ఉన్నారు.

# చిన్నారి సంవేద రెడ్డి నామకరణం సందర్భంగా నూతన భవన నిర్మాణంకి విరాళం

పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణం నగరిగుట్ట కి చెందిన ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య, వ్యాపార వేత్త ఉదయ్ కాంత్ రెడ్డి ల కుమార్తె లింగాల సంవేద రెడ్డికి గురువారం నామకరణం చేశారు. ఈ సందర్బంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం నిర్మించ తలపెట్టిన విషయం తెలుసుకున్న చిన్నారి సంవేద తల్లిదండ్రులు డాక్టర్ సుకన్య, ఉదయ్ కాంత్ రెడ్డిలు భవన నిర్మాణం కొరకు 5 వేల రూపాయలు విరాళం మొత్తాన్ని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుకి అందజేశారు.ఈ సందర్బంగా చిన్నారి తల్లిదండ్రులు మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి విద్య, వైద్య, పర్యావరణ కోవిడ్ లాంటి విపత్కర సమయాల్లో చేసిన సేవలు వెలకట్టలేనివని సేవాసమితి కార్యాలయం, ఉచిత శిక్షణా కార్యక్రమాలు మరియు నేత్ర సేకరణ కేంద్రం లకి భవన నిర్మాణం అవసరం ఎంతైనా ఉందని ఇందు కోసం ముమ్మందు మరింత సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నారి సంవేద అబ్బా,జేజి సులోచన, ప్రసాద్ రెడ్డి, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, సభ్యులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

